జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 7 సంచిక 269 | హైదరాబాద్, డిసెంబరు 09 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# అప్పులు, బకాయిల లెక్కలేంటి?

2014 జూన్ 2 ముందు ఉన్న పరిస్థితి.. ప్రస్తుత పరిస్థితిపై పూర్తి నివేదక ఇవ్వాలని ట్రాన్స్ కో, జెన్ కో అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. శుక్రవారం సెక్రటేరియట్‌లో సీఎం విద్యుత్‌పై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, కొనుగోలుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ని ఉన్నతాధికారులు ఇచ్చారు. 85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నుంచి రావలసిన బకాయిలు రాకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లులు చెల్లింపులు జరగకపోవడం, రైతుల ఉచిత విద్యుత్ వాడకం వాటాను ప్రభుత్వం చెల్లించకపోవడం వల్లే ఈ నష్టాలకు కారణమని వివరించారు..

- కరెంటు లెక్కలు మొత్తం తేల్చండి
- ట్రాన్స్ కో, జెన్‌కోలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- సెక్రటేరియెట్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష

హైదరాబాద్ : 2014 జూన్ 2 ముందు ఉన్న పరిస్థితి.., ప్రస్తుత ఉన్న పరిస్థితి పూర్తి నివేదక ఇవ్వాలని ట్రాన్స్ కో, జెన్ కో అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు..నేడు సెక్రటేరియట్ లో సీఎం రే విద్యుత్ పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ సమీక్షలో విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ సునీల్ శర్మ, సింగరేణి సిఎండి శ్రీధర్, విద్యుత్ శాఖ జేఎండి శ్రీనివాసరావు, ఎస్పీడిసియేఎల్ సిఎండి రఘుమారెడ్డి, ఎన్పిడీసీఎల్ సిఎండి గోపాల్ రావు, జెన్ కో, ట్రాన్స్ కో విద్యుత్ సంస్థల డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, కొనుగోలుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉన్నతాధికారులు ఇచ్చారు. 85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నుంచి రావలసిన బకాయిలు రాకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లులు చెల్లింపులు జరగకపోవడం, రైతుల ఉచిత విద్యుత్ వాడకం వాటాను ప్రభుత్వం చెల్లించకపోవడం వల్లే ఈ నష్టాలకు కారణమని వివరించారు.. అధికారులు చెప్పిన విషయాలు విన్న రేవంత్ . 2014 జూన్ 2 కంటే ముందు పరిస్థితులు, తర్వాత విద్యుత్ ఉత్పత్తి, కొనుగోలు, ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు స్పష్టంగా ఇవ్వాలని తెలిపారు. మరోవైపు సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు .దీంతో సీఎం ఈరోజు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో తెలుపాలని అన్నారు. కాగా, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు ఇటీవల రాజీనామా చేశారని తెలిపారు. అయితే దీంతో సీఎం రేవంత్ రెడ్డి సీఎండీ ప్రభాకర్ రావు రాజీనామాను ఆమోదం తెలపవద్దని సమీక్షకు ఆయన్ను కూడా పిలవాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి.. మంత్రి వర్గ శాఖల కేటాయింపుపై అధిష్టానంతో చర్చలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా హస్తినకు వెళ్లారు.. కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు..కాగా, తనతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన 11 మంది మంత్రుల శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించనున్నారు. అలాగే కేబినెట్ లో మరో ఆరు బెర్తులు ఖాళీ ఉన్నాయి. కొత్త మంత్రులకు శాఖలు, మరో ఆరుగురు మంత్రుల వివరాలపై పూర్తి స్పష్టత తీసుకుని తిరిగి రాత్రి మళ్లీ హైదరాబాద్ చేరుకోనున్నారు రేవంత్.డిసెంబర్ 7న సీఎంగా రేవంత్ రెడ్డి, మొత్తం 11 మంది.. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అయితే వీళ్లకు శాఖలు కేటాయించలేదు.

(మిగతా 2లో..)

## నేటి నుంచి మహిళలకు సిటీ, పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్

# బస్సులలో ప్రయాణం ఉచితం



హైదరాబాద్: తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. శనివారం మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇదొకటి. అయితే, సిటీ బస్సులతో పాటు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించవచ్చు: ఆర్టీసీ ఎండీ**

రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ''మహాలక్ష్మి పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకం ప్రారంభిస్తాం. మహిళా మంత్రులు, సీఎస్, ఎమ్మెల్యేలు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రాత్మక నిర్ణయం ఇది. ఈ పథకం ద్వారా ప్రజా రవాణాకు వేలు జరుగుతుంది. మహిళా సాధికారతకు దోహద పడుతుంది. కొవిడ్ తర్వాత దేశ వ్యాప్తంగా ప్రైవేటు వాహనాల సంఖ్య పెరిగింది. దీని వల్ల ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడింది. పెరుగుతున్న వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు, కాలష్యం పెరుగుతోంది. ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఏదో ఒక స్థానికత ధ్రువీకరణ గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. ప్రయాణ సమయంలో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ ఇస్తాం. 5.. 6 రోజుల తర్వాత ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా జీరో టికెట్ ప్రింటింగ్ చేస్తాం. కొన్ని రోజులు గడిచిన తర్వాత దీనిపై సమీక్షించి.. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతాం. ప్రస్తుతం 7,200 సర్వీసులను మహాలక్ష్మి పథకం కోసం ఉపయోగిస్తాం'' అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

# బాత్రూంలో జారిపడ్డ కేసీఆర్

## యశోద ఆసుపత్రికి తరలింపు..



తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ ఇంట్లో కాలు జారి పడటంతో గాయమైనట్లు సమాచారం. బాత్రూంలో జారి పడటంతో కేసీఆర్ తుంటి ఎముక విరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన కేసీఆర్ను కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన సోమాజి గూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం అర్ధరాత్రి రాత్రి బాత్రూంలో జారి కింద పడడంతో సీఎం కేసీఆర్ కు గాయాలు అయినట్లు సమచారం . అర్ధరాత్రి రెండున్నర గంటలకు ఈ ఘటన జరిగింది.

**రెండు చోట్ల విరిగిన తుంటి ఎముక**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తుంటి ఎముక విరిగిన సంగతి తెలిసిందే. ఫామ్ హౌస్ లోని బాత్రూమ్ లో ఆయన పట్టుతప్పి కాలుజారి పడ్డారు. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసీఆర్ తుంటి ఎముక రెండు చోట్ల విరిగినట్టు వైద్యులు గుర్తించారు. నేడు ఆయనకు ఆపరేషన్ నిర్వహించనున్నారు. తుంటి ఎముకకు స్టీల్ ప్లేట్లు అమర్చనున్నారు.. ఈ సర్జరీ తర్వాత కేసీఆర్ కోలుకోవడానికి 4 నుంచి 6 నెలల సమయం పట్టొచ్చని చెపుతున్నారు. మరోవైపు ఆసుపత్రిలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత ఉన్నారు. కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందవద్దని, ఆయన త్వరలోనే కోలుకుంటారని కుటుంబ సభ్యులు వెల్లడించారు..

# నేడు బీజేఎల్పీ కీలక భేటీ



హైదరాబాద్: నేడు హైదరాబాద్ లో బీజేఎల్పీ బ్రేక్ ఫాస్ట్ సమావేశం జరగనుంది. ఈ మేరకు నేడు ఉదయం 7గంటలకు బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ కానున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం ఏర్పాటు కానుంది. ఇందులో ప్రధానంగా రేపు అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు.ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రొటెం స్పీకర్ గా ఉంటే ఎమ్మెల్యేగా తాను ప్రమాణస్వీకారం చేయనని రాజాసింగ్ చెబుతున్నారని సమాచారం. ఈ క్రమంలోనే మిగతా ఏడుగురు ఎమ్మెల్యేల అభిప్రాయాలను సైతం తీసుకోనున్న కిషన్ రెడ్డి విధాన పరమైన నిర్ణయం తీసుకోనున్నారు. నేడు బీజేఎల్పీ సమావేశం అనంతరం నిర్ణయం ప్రకటిస్తామని బీజేపీ వెల్లడించింది.

## తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ఆరు సార్లు శాసనసభకు ఎంపికైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌ను నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో శనివారం ఆయన ప్రమాణస్వీకారం చేయించనున్నారు. శనివారం నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగో రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే వరకు అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు.సీనియారిటీ ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాల్సి ఉంది. ఆయన 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఇవాళ ఆయన కాలు జారిపడటంతో గాయాలయ్యాయి. దాంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు 8 వారాల పాటు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉండగా, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దాంతో రేవంత్ సర్కారు అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గుచూపింది. ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించారు.

# నేటి నుంచి తెలంగాణ శాసనసభ సమావేశాలు




హైదరాబాద్: నేటి నుంచే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. నూతన శాసనసభను నేడుసమావేశ పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం కంటే ముందే ప్రోటెం స్పీకర్ ను నియమించాల్సి ఉంటుంది.ఎన్నికైన సభ్యుల్లో సీనియర్ ఒకరిని ప్రోటెం స్పీకర్ గా గవర్నర్ నియమిస్తారు.ప్రోటెం స్పీకర్ చే రాజ్ భవన్ లో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. మిగిలిన ఎమ్మెల్యేల చేత ప్రోటెం స్పీకర్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభ్యుల ప్రమాణ స్వీకార అనంతరం సభాపతి ఎన్నిక చేపడతారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్నుకున్న విషయం తెలిసిందే.



## అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, నాయకులు మధుసూదన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహేష్ గౌడ్, సూరం శంకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, డిసెంబర్ 8 (ప్రజాపాలన న్యూస్): రంగస్థల కళాకారుడు గుజ్జు లక్ష్మీనారాయణ ఇటీవల గుండెపోటుతో చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తల్లాడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైరా జెడ్పిసిటీసి నంబూరి కనకదుర్గ ను పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్, ధూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

## సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం


**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ బోర్కడే**




డిసెంబర్ 8 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్, నియోజకవర్గాలకు జరిగిన శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు–2023 లను అధికారులు, సిబ్బంది, సమిష్టి కృషితో ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవోలు కదం సురేష్, కాసపోయిన సురేష్ లతో కలిసి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలు నోటిఫికేషన్ మొదలు కౌంటింగ్ వరకు విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేశారని అభినందించారు. జిల్లాలోని 2 నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన 599 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు, వివాదాలు లేకుండా, చెక్ పోస్ట్ ల వద్ద, ఆయా నియోజకవర్గాలలో నియమించబడిన ప్రత్యేక బృందాలు, నామినేషన్లు, ఈ. వి. ఎం. రాండమైజేషన్ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత భద్రపరిచే వరకు అన్ని దశలలో సమిష్టిగా కృషి చేశారని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సిబ్బంది, సంపూర్ణ సహకారం అందించారని, ఎలాంటి పొరపాట్ల లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17వ తేదీన ట్రస్మా ఎన్నికలు

**ఎన్నికల అధికారి పెద్దపల్లి కిషన్ రావు**



అసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 6 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈనెల 17వ తేదీన తెలంగాణ రికాగ్నేటెడ్ (ప్రైవేట్) స్కూల్స్ మేనేజ్మెంట్ ట్రాస్మా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, లు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్లను ఈ నెల 9వ తేదీ శనివారం కాగజ్ నగర్ లోని విద్యాధరి ఉన్నత పాఠశాలలో స్వీకరిస్తున్నట్లు ఎన్నికల అధికారి పెద్దపల్లి కిషన్ రావ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పరదేశి దేవ భూషణం, అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ చారి, లు తెలిపారు. విత్ డ్రా 12వ తేదీన, ఎన్నికలు 17వ తేదీన జిల్లా ఆసిఫాబాద్ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల వేదికను త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలి

**సిపిఎం రాష్ట్ర సభ్యులు రవి కుమార్**




ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 8 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ లో జిల్లా కమిటీ సమావేశానికి రవికుమార్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ,బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలలో రెగ్యులర్ జిల్లా అధికారులు దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నందున పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని నైపుణ్యం గల అధికారులతో భర్తీ చేసి, రెవెన్యూ జిల్లా అధికారిని నియమించాలన్నారు. జిల్లా మెడికల్ కాలేజీ అనుబంధంగా పిహెచ్సి ఆస్పత్రికి అనుబంధాన్ని చేయడం జరిగిందని, కానీ నేటికీ ఆస్పత్రులలో పూర్తిస్థాయి వైద్య వైద్యేతర సిబ్బందిని భర్తీ చేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం వల్ల వరి, కంది, పత్తి, పంట నష్టపోయిన రైతులను అధికారులు సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలన్నారు. వర్షా భావ పరిస్థితుల్లో దెబ్బతిన్న పత్తి తక్కువ ధరకు కాకుండా సిసిఐ చెల్లించే ధరకు కొనుగోలు చేయాలన్నారు. వాంకిడి మండలం చించోలి గ్రామంలో శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో 2009 సంలో 200 ఎకరాలకు పైగా భూమి తీసుకుని నేటికి ఇలాంటి కార్యకలాపాలు జరుపలేదన్నారు. "వెంటనే శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభించి "వాంకిడి మండల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు". కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వెనుకబడిన ఆసిఫాబాద్ నుంచి అభివృద్ధిని మొదలు పెడతామని అనడం జరిగిందని, కాబట్టి నిర్ణయాన్ని బలపరుస్తూ జిల్లాలో నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కూశన్న రాజన్న, కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, దుర్గం రాజ్ కుమార్, గోడిసెల కార్తీక్, రాజేందర్, ఆనంద్,లు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి..

## మంత్రి వర్గ శాఖల కేటాయింపుపై అధిష్టానంతో చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

అధిష్టానం నుంచి క్లారిటీ లేకపోవడంతో శాఖలు ఆలస్యం అయ్యింది. దీంతో ఇవాళ రేవంత్ ఢిల్లీ వెళ్లి మంత్రుల శాఖల కేటాయింపుపై క్లారిటీ తీసుకోనున్నారు.అలాగే మరో కేబినెట్ లో మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఆరు బెర్తులకు ముందుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్ నుంచి అంజన్ కుమార్, ఫిరోజ్ ఖాన్, మధుయాష్కి, షబ్బీర్ అలీ, భోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు రేస్ లో ఉన్నారు..

## భారీ వర్షాలు వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...

**నష్టపరిహారం ఇవ్వాలి నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కారం పుల్లయ్య డిమాండ్..**

దుమ్ముగూడెం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: దుమ్ముగూడెం మండలం పౌవులూరిపేట, భీమవరం గ్రామలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మునిగిన పంట పొలాలు పర్యటన చేయడం జరిగింది, మండల అగ్రికల్చర్ అధికారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగింది, అనంతరం సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు తడిసిన వరి ధాన్యం, పత్తి, మిర్చి, అపరాలు ఇంకా మొదలగు పంటలు నీళ్లలో తేలాడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది అని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు, అదేవిధంగా నష్టపోయిన పంటలను పరిశీలించడం ఆ గ్రామాలు రైతుల తడిసిన ధాన్యాన్ని పత్తి ఎటువంటి తరుగు లేకుండా ప్రభుత్వం రేట్లు అనుగుణంగా కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, వెంటనే భద్రాచలం నియోజవర్గం లో ఉన్న వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం అన్ని మండలాల్లో అగ్రికల్చర్ అధికారులు మునిగిన గ్రామాలకు వెళ్లి సర్వే చేయాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన నూతన ముఖ్యమంత్రిని కోరారు, రైతులు అప్పులు తెచ్చి ఎరువులు పురుగు మందులు పెట్టుబడి పెట్టిన పంట చేతికొచ్చి తర్వాత మిచౌంగ్ తుఫాన్ వచ్చి సర్వనాశనం చేసిందని దీనికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరిక చేశారు, కార్యక్రమంలో పాల్గొన్న వారు దుమ్ముగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య, సరియం సీతారామయ్య, మచ్చా చిన్న మారయ్య, సోయం జోగారావు, పుల్లయ్య, చంటి, పూణెం మారయ్య, సాయి కిరణ్, సుబ్బయ్య, రాంబాబు, రైతులందరూ పాల్గొన్నారు..

## వైరా ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేసిన కారేపల్లి కాంగ్రెస్ శ్రేణులు

**రాందాస్ నాయక్ గెలుపుకు మేదరి వీర ప్రతాప్ కీలకపాత్ర**

**రాందాస్ నాయక్ సమక్షంలో హస్తం గూటిలో చేరిన షాది ఖానా చైర్మన్ రఫీ**

కారేపల్లి డిసెంబర్ 08 ప్రజాపాలన ప్రతినిధి: కారేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపులో కారేపల్లి మండలం నుంచి కీలక బాధ్యతలు తీసుకొని గెలుపుకు కీలకపాత్ర వహిస్తూ కారేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ అందించారు. మేదరి వీర ప్రతాప్ తన చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ తన కుటుంబ పాలన వస్తున్న శైలిలో భాగంగా కారేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి కారేపల్లి గ్రామంలో, పలు పంచాయతీలలో తిరుగుతూ హస్తం గుర్తు మెజార్టీని పెంచారు. గత ఎన్నికల్లో బానోత్ మదన్ లాల్ కు కారేపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీకి మెజార్టీ రెండు వేల పైగా లభించింది. ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కన్న కాంగ్రెస్ పార్టీ సుమారు 5,530 కారేపల్లి మండలంలో మెజార్టీ లభించింది. కారేపల్లి గ్రామములో మెజార్టీకి, రాందాస్ నాయకుడు గెలుపుకు కీలకపాత్ర వహించిన మేదరి వీర ప్రతాప్ కారేపల్లి కాంగ్రెస్ శ్రేణులు, పలువురు యువత అభినందించారు. అదేవిధంగా హైదరాబాదులో జరిగిన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవాల్లో ఎమ్మెల్యేకు ఎల్లోరా హొటల్లో కారేపల్లి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ గెలుపులో కృషి చేసినందుకు అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో కారేపల్లి ముస్లిం మైనార్టీ సభ్యులు రఫీ గత ఐదేళ్లలో బి ఆర్ ఎస్ పార్టీ రాములు నాయక్ ఆధ్వర్యంలో కొనసాగగా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు కారేపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాజుద్దీన్, రాజా, రామారావు, చింటూ, నవీన్, ఎమ్మెల్యే తనయుడు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర రాజ్‌ని ఐటీడీఏలో ఆర్‌సిఓగా నియామకం



భద్రాచలం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన గురుకుల విద్యాలయాల రీజనల్ కోఆర్డినేటర్ గా టి వెంకటేశ్వర రాజు నియమితులయ్యారు ములుగు జిల్లా ఏటూర్ నాగారం గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సీనియర్ ప్రిన్సిపాల్ గా పని చేస్తూ పదోన్నతిపై భద్రాచలం ఐ టి డి ఏ లో ఆర్ సి ఓ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ విభాగం సెక్రటరీ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేసినారు. శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జై ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి తన యొక్క విధులలో జాయిన్ అయినానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ గురుకులం ప్రిన్సిపాల్ దేవదాసు గురుకులం ఆఫీస్ ఏవో నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు..

## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు..

**నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి వెల్లడి..**



భద్రాచలం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి:భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు 29 వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రు కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి లు తెలిపారు. భద్రాచలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను వారు వెల్లడించారు. 1994 నుంచి ఈ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం జరుగుతోందని, రాష్ట్ర, దేశవ్యాప్తంగా నెహ్రూ కప్ కు మంచి ఆదరణ లభించిందని తెలిపారు.ఈ ఏడాది నెహ్రూ కప్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లను చేస్తున్నట్లు వెల్లడించారు. టోర్నీలో విజేతకు, రన్నర్స్ కు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రికెట్ జట్లు తమ తమ టీం ఎంట్రీలను డిసెంబర్ 15వ తేదీలోగా కన్వీనర్, ఎస్ కే సలీం, అబ్బాస్ ఫుట్ వేర్, భద్రాచలం, సెల్ 9440101108 పంపించాలని వారు సూచించారు. సమావేశంలో నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కన్వీనర్ ఎస్ కే సలీం, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు ), సహాయ కార్యదర్శి బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## అయోధ్య రామ మందిరం నుండి భద్రాచలం రామయ్యకు అక్షింతలు...!




భద్రాచలం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం నుండి దక్షిణ అయోధ్య అయినా మన భద్రాచలంకు వచ్చిన అక్షింతలు నేరుగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలోకి తీసుకెళ్లే భారీ ఊరేగింపుతో కూడిన శోభాయాత్రకు కార్యక్రమానికి భద్రాచలం బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటనా కార్యదర్శి గడదేశి వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, అర్చకపు రోహిత్, ప్రాంత సహ ప్రముఖ్ ఓరుగంటి సురేష్ , శ్రీ కాకరాల శ్రీనివాస్ శర్మ, పవన్ కుమార్, శర్మ, కోలాటం పుల్లారెడ్డి , భద్రాచలం నగర కార్యదర్శి సిద్దార్థ, తిరుపతి రావు ,భజరంగ్ దళ్ నుండి జల్లి వెంకట్, నాగేశ్వరరావు , రామాన్జి, పిచ్చయ్య నాయుడు, శరత్, అరవ ప్రసాద్, ఆశ్రిత్ తదితరులు పాల్గొని అక్షింతలు ప్రతీహిందువుకు చేరవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నుండి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు తెలిపిన డా.కోట రాంబాబు



మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి :నిన్న ప్రమాణ స్వీకారం హాజరై హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ లిమల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లిడా.కోట రాంబాబులి మరియు మధిర నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు, ఉమ్మినేని కృష్ణ, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన డా.కోట రాంబాబు



హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ శ్రీ లిపొంగులేటి శ్రీనివాసరెడ్డిలిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లిడా.కోట రాంబాబులి మరియు మధిర నియోజకవర్గ నాయకులు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఉమ్మినేని కృష్ణ, యన్నం కోటేశ్వరరావు, కిలారు మనోహర్, యర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, కనకపూడి సులేమాన్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## తమ్మారపు శ్రీనివాసరావుకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కలయిక వాకర్స్



మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోకలయిక వాకర్స క్లబ్ సభ్యులు, పాలడుగు గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తమ్మారపు శ్రీనివాసరావు కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు. ఈ కార్యక్రమంలో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు, పరాంకుశం శ్రీనివాసరావు, వంగూరి గోపి, అప్పన లక్ష్మీనారాయణ, గడ్డమణుగు భద్రం, కాజా శ్రీనివాసరావు, పరాంకుశం మధు, బంధం వెంకటేశ్వర్లు, చెడే రామకోటేశ్వరరావు, మేడిశెట్టి కేశవరావు, కరెంట్ రెడ్డి, ఇలవారి బ్రహ్మం, అమర నాగేశ్వరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామోజీ ఫిలిం సిటీ ని సందర్శించిన రాహుల్ థాక్రే



ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్రావ్ థాక్రే కుటుంబ సభ్యులు రామోజీ ఫిల్మ్ సిటీ సందర్శనకి వచ్చినా సందర్భంగా తన కుమారుడు రాహుల్ థాక్రే కి శాలువాతో సన్మానించి స్వాగతం పలికినా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాతి ప్రదీప్ గౌడ్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, నాయకులు బబ్బూరి సాయిగౌడ్,అల్లె భానుయాదవ్, చందు, మహేష్ సాయి యాదవ్,ఎండీ వాహెద్ ఎండీ సోను గంటా శివ,నాని యాదవ్ మరియు మిగతా శ్రేణులు పాల్గొన్నారు.

## ఆనందంలో కొడంగల్ ప్రజలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : కోడంగల్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ఏ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తుండడంతో అదే విధంగా జిల్లాకు చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా జిల్లా నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హైదరాబాద్ నగరానికి తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి మారిపోయి కొత్త ముఖ్యమంత్రి పదవి సేకరణ కొత్త పార్టీ సాగిస్తుండడంతో ప్రజల్లో ఆనందం అందరిలో ఏదో జరుగుతుందని ఎదురుచూపుతో దిగులు కనిపించింది. 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి కేసీఆర్ పాలనలో నిన్న ప్రజలు ఒకేసారి ఉలిక్కిపడ్డారు. ఆరు గ్యారెంటులో పై ముఖ్యమంత్రి సంతకం చేశారు. ప్రసారమధ్యమంలో చూశారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పట్నంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్






ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నానికి హైదరాబాద్ నుంచి ప్రతినిత్యం ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన వందలాది బస్సులు, అలాగే ద్విచక్ర వాహనాలపై వేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగాల నిమిత్తం అధికారులు వీటికి తోడు ప్రైవేటు వాహనాల రాకపోకలతో ఇబ్రహీంపట్నం రహదారి నిత్యం బిజీబిజీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూళ్లు కాలేజీలు అప్పుడే వదులుతుంటారు. కళాశాలల బస్సులు వెళ్లే సమయంలో పెద్దఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడడం జరుగుతుంది. గురునానక్ కాలేజీ నుండి మొదలుకొని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా, శేరిగూడ, మంగళ్ పల్లి, బొంగులూరు, తుర్కయంజాల్ వరకు ఇబ్రహీంపట్నం పోలీస్ ట్రాఫిక్ స్టేషన్ ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్య వీడిపోయిందని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ గురునాయుడు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారికి ఇరువైపులా రోడ్డుపైనే ద్విచక్ర వాహనాల అక్రమ పార్కింగ్, ఆటోవాలాల తో పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలన్నింటినీ పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టేస్తున్నారు. ప్రతినిత్యం వాహనాల చెకింగ్, ట్రాఫిక్ జామ్, నెంబర్ ప్లేట్ లేని అక్రమ వాహనాలతో పాటు నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాల సంఖ్య కూడా భారీగా కట్టడి చేస్తున్నారని, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలకు సరైన పత్రాలు చూపించకుండా అక్రమంగా తిరుగుతున్న వారిని ట్రాఫిక్ సిబ్బంది పరిశీలించి చలానా విధిస్తున్నారని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నంలో సకాలంలో వ్యాపారస్తులు, స్కూల్,కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఇతర వృత్తులు నిర్వహిస్తున్న వారు సకాలంలో తమ గమ్యాన్ని చేరగలుగుతున్నారని ట్రాఫిక్ సిఐ గురునాయుడు తెలిపారు. ట్రాఫిక్ ఎస్సై వెంకటయ్య, నాగరాజు, యాదయ్య, శ్రీనివాస్ నాయక్, వినయ్ కుమార్, పాల్గొన్నారు.

## మాటూర్ హైస్కూల్ ఎన్.ఎం.ఎం.ఎస్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ




మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూర్ హైస్కూల్లో క్రీడలలోనే కాకుండా ప్రతిభా పరీక్షలకు చేయూత అందిస్తున్న పి ఇ టి రమాదేవి డిసెంబర్ 10న ఖమ్మంలో జరగబోయే జాతీయస్థాయి ప్రతిభా పరీక్ష ఎన్ఎంఎంఎస్ కు సిద్ధమవుతున్న మాటూరు హైస్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాల లివ్యాయామ ఉపాధ్యాయురాలు గుంటుపల్లి రమాదేవిలి పరీక్షా సామాగ్రి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిచెరుపల్లి శ్రీహరిలి మాట్లాడుతూ ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభ పోటీ పరీక్షలలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనంగా అందుతాయని తెలిపారు. గత సంవత్సరం పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపిక కావాలని కోరారు. అదనపు తరగతులు నిర్వహిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ కు ప్రత్యేక శిక్షణ అందించిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత 5 సంవత్సరాలనుండి పరీక్ష సామాగ్రి ఉచితంగా అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పి ఇ టి రమాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, గుంటుపల్లి రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం.. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిద్దాం: లింగాల కమల్ రాజు



మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలోగెలిస్తే పొంగిపోయేది లేదు ఓడితే కుంగిపోయేది లేదు గెలుపోటములు రాజకీయాల్లో సహజంప్రతి ఓటమి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతోంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యనే ఉంటాగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాల అండగా నిలబడతాంలిప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నూతన ప్రభుత్వం పని చేయాలిమధిర లో జరిగిన టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య నేతల సమావేశంలో లిపార్టీ ఇంచార్జ్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరరావుబీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడొద్దని అందరికీ అండగా నిలబడతామని జడ్పీ చైర్మన్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధిర పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి పార్టీ ముఖ్య నేతల సమావేశంలో కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిస్తే పొంగిపోయేది లేదని ఓడితే కృంగిపోయేది లేదని రాజకీయాల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. ప్రతి ఓటమి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతోందని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాల అండగా నిలబడతామని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందేలా నూతన ప్రభుత్వం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల నుండి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: శేషగిరిరావు



మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పలు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు తుఫాన్ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని సిపిఐ-తెలంగాణ రైతు సంఘం నేతలు అన్నారు. మడుపల్లి లోని తుఫాన్ ప్రభావంతో నీటమునిగిన ఊట్ల వెంకట నరసమ్మ, బోడెపుడి వెంకటయ్య పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు శుక్రవారం పరిశీలించారు. తుఫాన్ కారణంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంటలను నేతలు పరిశీలించిన అనంతరం నేతలు మాట్లాడుతూ,ఆరు కాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ రూపంలో వర్షాలు కురిసి వరి పంటలు నీటమునిగాయని అన్నారు. భారీ వర్షం,ఈదురు గాలులకు వరి పంటతో సహా ఇతర పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పుకొచ్చారు. వరిపంట నీటమునగడంతో ధాన్యం తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మరికొన్ని రోజుల్లో పంట చేతికి వచ్చిన సమయంలో దెబ్బతింటుంటే ఏమీ చేయలేని పరిస్థితులలో రైతాంగం ఉందని అన్నారు. ఈ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు,కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి వారు తెలిపారు

## మల్లు నందినికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ లక్ష్మీపద్మావతి..



తల్లాడ, డిసెంబర్ 8 (ప్రజా పాలన న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినికి తల్లాడ మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా తల్లాడకు వచ్చిన ఆమె మట్టమ్మ హొటల్లో ఆగారు. ఈ సందర్భంగా లక్ష్మిపద్మావతి, నాయకులు సరికొండ అప్పలరాజు దంపతులు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయడంతో ఆమె నిరంతరం పార్టీ కోసం పనిచేసి గెలుపులో ప్రముఖ పాత్ర పోషించడంతో వారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఇరువురు చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో తల్లాడలో మీకు కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె వారికి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసిన అధికారులు



ఇబ్రహింపట్నం డిసెంబర్ తేదీ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నూతన ఎమ్మెల్యే మలరెడ్డి రంగారెడ్డి ప్రధంగా కలిసిన మన పుష్పగుచ్ఛం ఇచ్చిన ఎస్ ఈ సురేషచంద్ర రెడ్డి, ఇబ్రహీంపట్నం ఈ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఇ ఇంద్రసేనారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.


**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ,
ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్‌సైట్: www.hindustanbiosciences.in,
ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com,
CIN: L26942TG1991PLC013564

**అసాధారణ సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన**

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ వాటాదారుల అసాధారణ సర్వసభ్య సమావేశము (EGM) శుక్రవారం, 29 డిసెంబర్, 2023న ఉ.10.00 గంటలకు కంపెనీ నమోదిత కార్యాలయం ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణలో జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

EGM ప్రకటన ఎలక్ట్రానిక్ కాపీలు కంపెనీ / డిపాజిటరీల వద్ద ఇ-మెయిల్ ఐడిలు నమోదైన వాటాదారులందరికీ 07.12.2023న పంపబడినవి.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108కి మరియు సెబి (LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44కు అనుగుణంగా కంపెనీ సెంట్రల్ డిపాజిటరీస్ సర్వీస్ లిమిటెడ్ (CDSL) (రిమోట్ ఇ-ఓటింగ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా EGM ప్రకటనలో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా తాము ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ సిస్టం ఉపయోగిస్తూ సభ్యులచే EGM తేదీన ఓట్లు వేసే సౌకర్యాన్ని CDSL ఏర్పాటు చేస్తుంది. సభ్యులందరికీ ఇలా తెలియజేయబడుతుంది:

(i) ఎలక్ట్రానిక్ సాధనాలతో ఓటింగ్ ద్వారా EGM ప్రకటనలో పేర్కొన్న వ్యాపార కార్యకలాపాలను నిర్వహించవచ్చును.
(ii) రిమోట్ ఇ-ఓటింగ్ 26-12-2023న ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతుంది.
(iii) రిమోట్ ఇ-ఓటింగ్ 28-12-2023న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుంది.
(iv) ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా లేదా EGMలో ఓట్లు వేసేందుకు అర్హత నిర్ణయించడానికి కటాఫ్ తేది 22.12.2023.
(v) కంపెనీ వాటాలు పొంది ఉండి EGM ప్రకటన పంపిన తరువాత కంపెనీ సభ్యులు కాదలచిన ఏ వ్యక్తి అయినా helpdesk.evoting@ cdslindia.com లో అభ్యర్థన పంపటం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును.
(vi) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై తమ ఓటు వేయని సభ్యులు EGM లో పోల్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. EGMకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేసిన సభ్యులు EGMకు కూడా హాజరు కావచ్చును. అయితే తిరిగి ఓటు వేయటానికి అర్హులు కారు.
(vii) తమ ఇ-మెయిల్ చిరునామా నమోదు చేసుకోలేని సభ్యులు డిపాజిటరీలు / కంపెనీ / రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అంటే వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఇ-మెయిల్ చిరునామా EGM నోటీసు కాపీలు అందుకోవడానికి నమోదు చేసుకొనవచ్చును.
(viii) EGM ప్రకటన కంపెనీ వెబ్‌సైట్ https://www.hindustanbio-sciences.in పై మరియు CDSL వెబ్‌సైట్ https://www.evotingindia.comపై కూడా లభించును.
(ix) విచారణలు అవసరమైన సందర్భంలో https://www.evotingin-dia.com డౌన్‌లోడ్ సెక్షన్‌లో లభించే వాటాదారులకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ మరియు సభ్యుల కోసం తరుచుగా అడుగు ప్రశ్నలు (FAQs)లను సభ్యులు రిఫర్ చేయవచ్చును లేదా శ్రీ జి.బి.కె. విశ్వనాథం, ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఫోన్ నెం: 040-23555161, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.comను సంప్రదించవచ్చును.

బోర్డు తరపున
హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/-
జె.వి.ఆర్. మోహన్‌రాజు
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 07.12.2023

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**శనివారం 09, డిసెంబరు 2023**

## ఎంత 'ఉచితం'గా మోసపోతున్నామో!

తెలంగాణతో సహా వివిధ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వివిధ పార్టీలు అనేక వాగ్దానాలు చేసాయి. వీటిలో అత్యంత ఆశ్చర్యకరమైన వాగ్దానం ఏమిటంటే– బీజేపీ గెలిస్తే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని, నాలుగు గ్యాస్ బండలు అర్హులకు ఉచితంగా ఇస్తామని. ఇంకా ఆశ్చర్యకరంగా ధరలు తగ్గాలంటే బీజేపీకే ఓటు వేయాలని కోరారు. ఇది ఎవరి నోటి నుంచో వస్తే అంతగా ఆశ్చర్యపోనవసరం లేదు. కానీ విచిత్రంగా గ్యాస్ బండను వెయ్యి రూపాయలు, పెట్రోల్ డీజిల్ ధరలను వంద రూపాయలకు పైగా పెంచేసిన ప్రధాని నరేంద్ర మోదీ నోటి నుంచే వచ్చింది. ఇది పెద్ద జోకే! ఎందుకంటే ఉచితంగా ప్రజలకు ఏమీ ఇవ్వకూడదని ఇదే నోట గతంలో అనేకసార్లు వచ్చింది. అయినా ఇప్పుడు మరల ఉచితంగా ప్రజలకు ఇస్తామనడం వెనక ఆంతర్యం ఏమిటి? గత మూడు దశాబ్దాలకుపైగా కేంద్రం లోను, వివిధ రాష్ట్రాలలోనూ అధికారంలో ఉన్న జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు నయా ఉదారవాద విధానాలను అమలు చేసేవే. ప్రజల మీద ప్రభుత్వాలు పెడుతున్న ఖర్చును తగ్గించుకోవడం ఈ విధానాల సారాంశం. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని మరింత స్పీడుగా అమలు చేయడం ప్రారంభించింది. అందులో భాగమే పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి పెట్రోలియం ఉత్పత్తులతో సహా నిత్యావసర సరుకుల ధరలు అడ్డూ అదుపూ లేకుండా పెరగడం. ధరల నియంత్రణలో ప్రభుత్వ పాత్ర ఏమీ లేకుండా చేశారు. ఈ విధానాలు ప్రజలకు ఇచ్చే సబ్సిడీలకు వ్యతిరేకం. గత మూడు దశాబ్దాలకు పైగా ఈ విధానాలనే అమలు చేస్తున్న పార్టీలకు ప్రజలకు వివిధ రూపాల్లో సబ్సిడీలు ఇస్తేనే గాని ఎన్నికలలో గెలవలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం కొంతమంది భావిస్తున్నట్లుగా– ప్రజలందరూ ఉచితాలకు అలవాటు పడిపోవటం, ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో జీవితాన్ని గడిపేయటం కాదు. దేశ ప్రజలు తీవ్ర పేదరికంలో ఉన్నారు. రెండు పూటలా తినలేని కటిక దరిద్రంలో సగం మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. విద్య, వైద్యం వంటివి సామాన్యుడికి అందనంత ఖరీదైనవిగా మారిపోయాయి. ఈ భారాల నుంచి, కష్టాల నుంచి విముక్తి చేసే బాధ్యత ప్రభుత్వాల మీదే ఉందని ప్రజలు భావించడం సహజం. వాస్తవంగా ఇది ప్రభుత్వాల కనీస బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకున్న పార్టీలు ఎన్నికలలో ఓడిపోతూండడం చూస్తూనే ఉన్నాం. అందువల్ల నయా ఉదారవాద విధానాలను ఎంత స్పీడుగా, ఎంత కరుకుగా అమలు చేయాలని ఈ పార్టీలు చూసినా ప్రజలకు ఎంతో కొంత ఉపశమనం కలిగే చర్యలు తీసుకోకపోతే గెలిచే వాతావరణమే లేదు. అందువల్ల ఇటువంటి హామీలు మన దేశంలో సాధారణమైపోయాయి. అయితే వివిధ ఆకర్షణీయ రూపాలలో ప్రజలను మోసపుచ్చే విధంగా ఇవన్నీ కొనసాగుతున్నాయి. ఉదాహరణకు విద్య, వైద్య రంగాలలో ఈ మోసపూరిత చర్యలు మనకు స్పష్టంగా అవగాహన అవుతాయి. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చామని గొప్పగా చెప్పుకుంది. ప్రజలు కూడా దీనిని వరంగా భావించారు. అయితే వాస్తవంలో జరిగింది ఏమిటంటే– ప్రభుత్వం వైద్యం మీద పెట్టే ఖర్చు పూర్తిగా తగ్గి ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రులన్నీ నిర్వీర్యం అయిపోవటం మొదలైంది. మరోపక్క పేద ప్రజలకు కూడా కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఆ ప్రభుత్వంపై మంచి అభిప్రాయం కూడా కలిగింది. ఇక్కడ ప్రభుత్వం ప్రజలను మోసపుచ్చడంలో జయప్రదం అయింది. వైద్యంపై ప్రభుత్వం పెట్టే మొత్తం ఖర్చులో అత్యధిక భాగం కార్పొరేట్ ఆసుపత్రులకు బదలాయించబడింది. ఈ పథకం వల్ల లాభపడింది ఎవరూ అంటే కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలే. విద్యారంగంలోనూ ఫీజు రియంబర్సుమెంట్ పేరుతో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు లాభాలు చేకూర్చేలా వ్యవహరించింది. ఫలితంగా ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థలు నిర్వీర్యం అయిపోయాయి. ఈ రకంగా విద్య, వైద్యంలో కార్పొరేటీకరణ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేయగలిగింది. ఇలాంటి విధానాన్నే 'ఆయుష్మాన్ భారత్' పేరుతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నేడు దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల పేదలకు నెలకు 5 కేజీల చొప్పున ఇచ్చే బియ్యం పథకాన్ని మరో ఐదేళ్ళపాటు కొనసాగించాలని నిర్ణయించింది. ఇది వినడానికి, చూడడానికి పేదలకు అనుకూలమైనదిగా కనబడుతుంది. ఈ పథకం ద్వారా 80.37 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్ళు పూర్తయి, అమృతోత్సవాలు జరుపుకుంటున్న కాలంలో ఇంకా దేశంలో 80 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యం కోసమే ఎదురు చూస్తున్నారంటే పేదరికం ఎంత తీవ్ర స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. ఇటువంటి స్థితిని చూసి సిగ్గుపడాలా లేక ప్రభుత్వం ఏదో చేసేస్తోందని భ్రమపడాలా? ఇక్కడ మోదీ ప్రభుత్వం చేసిన అతి పెద్ద మోసం ఒకటి ఉంది. అదేమిటంటే, ఉచితంగా ఐదు కేజీల బియ్యం ఇస్తున్నామనే పేరిట ఇటీవలివరకూ ఆహార భద్రత చట్టం ఆధారంగా కేజీ మూడు రూపాయలకు ఐదు కేజీల బియ్యం ఇస్తున్న పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసేసింది. అంటే ఇప్పుడు 15 రూపాయలకు దొరుకుతున్న ఐదు కేజీల బియ్యాన్ని ఇకపై 250 రూపాయలకు బహిరంగ మార్కెట్లో కొనుక్కోవాలన్నమాట. నలుగురు ఉన్న కుటుంబానికి నెలకు అదనంగా వెయ్యి రూపాయల ఖర్చన్న మాట. ఈ విధంగా ఉచితంగా ఇస్తున్నట్లుగా ప్రజలు భావించేటట్లు చేస్తూ, తిరిగి అదే ప్రజలపై వారికి తెలియకుండానే అనేక రకాలైన భారాలు వేయడం గొప్ప కళ. ఈ కళనే కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికారంలో ఉన్న వివిధ ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. ఇటీవల ప్రజలకు ఉచితాలు ఇవ్వకూడదు అని పెద్ద ప్రచారం జరుగుతోంది. అయితే గమనించవలసిన ముఖ్య విషయం ఏమిటంటే ప్రజలకు ఇస్తున్న ఈ ఉచితాలకు అవసరమైన నిధులు ప్రభుత్వానికి ఎక్కడ నుంచి సమకూరుతున్నాయి అన్నది. బాగా లాభాలు ఆర్జిస్తున్న కార్పొరేట్లపై ప్రభుత్వం ఏమైనా అదనపు పన్నులు వేసిందా అంటే లేదు సరి కదా మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో సుమారు రూ.20లక్షల కోట్లకు పైగా కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు ఇచ్చింది. మరి ప్రభుత్వానికి ఉచితాలకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? బిచ్చగాడినుంచి దేశంలోని ప్రతి పౌరుడు కొనుక్కునే ప్రతి సరుకు మీద కట్టే పన్నుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఈ ఆదాయం నుండే ప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలు అమలు చేస్తుంది తప్ప నిధులు ఎక్కడ నుండో వచ్చినవి కాదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అస్తమించని సూర్యుడు అంబేడ్కర్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అస్తమించని మేధో సూర్యుడు. అంబేద్కర్‌కి పూర్వం, అంబేద్కర్ తర్వాత భారతదేశాన్ని మనం లిఖించాల్సి ఉంటుంది. అంబేద్కర్‌కి పూర్వం భారతదేశం మనస్మృతి రాజ్యం, వర్ణ వ్యవస్థ రాజ్యం, బ్రాహ్మణాధిపత్య రాజ్యం, లౌఖికేతర రాజ్యం, అప్రజాస్వామిక రాజ్యం, నియంతృత్వరాజ్యం. డా।।బి.ఆర్ అంబేద్కర్ జన్మించిన పది సంవత్సరముల నుండి భారతదేశం రూపురేఖలను మార్చేయడానికి ఆయన కృషి చేసి లౌఖిక ప్రజాస్వామిక సామ్యవాద దేశంగా మార్చివేశారు. ఆయన శిల్పించిన దేశమే భారతదేశం. ఆయన భారత రాజ్యాంగ శిల్పంలో ప్రపంచ మానవతా సూత్రాలన్నీ ఇమిడి ఉన్నాయి. లౌకిక భావన ప్రజాస్వామ్య వ్యవస్థలలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలను భారత రాజ్యాంగం ద్వారా భారత ప్రజలకు లభించడానికి కారకులయ్యారు. కులాతీత మతాతీత రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి కానుకగా సమర్పించారు. భారతదేశ భవిష్యత్తుకు ఆ రాజ్యాంగమే దిక్సూచి. డా।।బి.ఆర్.అంబేడ్కర్ ప్రపంచంలోనే పేరెన్నికగన్న మేధావి. తత్వవేత్త, మేధావి, దార్శనికుడు అని ఎవరని అంటారు. ప్రపంచ సూత్రాలను మార్చ గలిగిన వారినే అంటారు. అంబేద్కర్‌కు ముందు ఒక బుద్ధుణ్ణి, ఒక మార్క్సును ప్రజలు తత్వవేత్తగా కొనియాడారు. అంబేద్కర్ బుద్ధుని కంటే, మార్క్స్ కంటే కూడా విశిష్ట లక్షణాలు వున్న మేధావి. భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న కుల సమస్యకు, అస్పృశ్యతల నిర్మూలనకు నిర్మాణాత్మకమైన సిద్ధాంతాలు, సూత్రాలు అందించిన మేధావి ఆయన.అణగారిన ప్రజల హక్కులకు సిద్ధాంత రూపాన్నేగాక, చట్ట రూపాన్ని తీసుకొచ్చిన నిర్మాణకర్త ఆయన. దళితుల విముక్తి చట్టాలేగాక, చట్టాల రూపకల్పన సామర్థ్యం కోసం రాజ్యాధికారం కూడా ఎలా అవసరమో నిగ్గు తేల్చిన ప్రయోక్త అంబేద్కర్. డా।। అంబేద్కర్ పరినిర్మాణం చెంది 67వ సంవత్సరంలో అడుగు పెడుతున్నా ఆయన కీర్తి తరగలేదు. ఆయన సిద్ధాంతాలు విశ్వవ్యాపితమవ్వడానికి కారణం, ఆయన జీవితం అంతా అనంత పరిశోధన చేసి, కుల నిర్మూలన, అస్పృశ్యతా నిర్మూలనం, ఆర్థిక అసమానతల నిర్మూలనకు బాటలు వేయడమే అని మనకు అర్థం అవుతుంది. ఆయనలా విశుద్ధంగా, నిర్మలంగా, ద్వేష రహితంగా జీవించిన మేధావులు అరుదు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రూపొందించారు. అందుకు ఆయన తన ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి రాశారు. డా।।బి.ఆర్ అంబేద్కర్ సుందరమైన, నాగరికమైన లండన్ నగరంలో తన జీవితాన్ని ఒక విద్యాపిపాసిగా గడపడంలో విజ్ఞతను చూపారు. ఆయన లండన్ నగరాన్ని అంతరంగికంగా ఎక్కువ చూశారు. ఆయన రాజ్యాంగం రాయటానికి ఆ అంతర్ దృష్టి ఎంతో ఉపయోగపడింది. నగరాలు ఎలా ఏర్పడ్డాయి? నాగరికతలు ఎలా ఏర్పడ్డాయి? చారిత్రకంగా వాటి ప్రాధాన్యత ఏమిటి? అవి అని ఎప్పుడు ఎలా అత్యున్నత స్థాయికి వెళ్ళాయి? ఎలా శైథిల్యమయ్యాయి? అందుకు గల అంతరంగిక బహిరంగ కారణాలు ఏవి? ఈ దృష్టితో అంబేడ్కర్ తను నివసించిన నగరాలను చూశారు. ఆయన లండన్‌లో కూడా మాన్‌టేగ్, విఠల్‌బాయ్ పటేల్ వంటి వారితో మాట్లాడే సందర్భంలో కూడా అస్పృశ్యుల సమస్యను మరువలేదు. అంటే ఆయన విద్యార్జన గమ్యం అస్పృశ్యుల ఉద్ధరణ. అదీ దళిత విద్యావంతులలో వుండాల్సిన ఆదర్శం. దళిత విద్యార్థులు ఆ నిర్దేశత నుండి తప్పితే అంబేద్కర్




మార్గాన్ని నిరోధించిన వారే అవుతారు. ఈ సత్యాన్ని ప్రతి అంబేడ్కర్‌వాది గుర్తుంచుకోవాలి. ఆయన లండన్‌లో వున్నప్పుడు కూడా ఆయన మనస్సు భారతదేశ అస్పృశ్య సమాజం మీదే వుండేది. భారతదేశంలో అస్పృశ్యుల కోసం పనిచేస్తున్న సంఘాలు ఏమి చేస్తున్నాయని ఆయన ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ వుండేవారు.అంబేద్కర్ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను సంతరించుకున్నారు. నాయకుడు కేవలం తన వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించడు. తన జాతి గురించే ఆలోచిస్తాడు. త్యాగపూరితంగా పనిచేయడం ద్వారా వారి మనసులను చూరగొంటాడు. నాయకుడు తన భావజాలాన్ని జాతికి అందించడానికి వాహికను రూపొందించుకుంటాడు. అది ఉత్తరాల ద్వారా కావచ్చు, పత్రికల ద్వారా గావచ్చు, సభలు, సమావేశాల ద్వారా గావచ్చు. ఆ సందేశం వ్యక్తిగతమైంది కాక, స్వార్థపూరితమైంది కాక జాతి శ్రేయస్సుకొరకు అయితే ఆ జాతి ప్రజలు ఆ నాయకుడిని గుర్తిస్తారు. అతని కృషికి శత్రువులు సైతం అవలోకిస్తారు. అందుకే నాయకుని జీవితం జాతికి నిరంతర పఠనీయ గ్రంథం అవుతుంది. అంబేద్కర్ నిశిత పరిశీలకుడు. ముఖ్యంగా ఆయన పోరాటానికి పునాది ఆయన పూర్తికుల త్యాగ నిరతి. అందుకే పూర్వీకుల వీరోచిత గాధలను ఆయనే ఇలా అభివర్ణించాడు. ఆయన క్రమశిక్షణతో కూడిన నిర్భయత్వాన్ని ప్రదర్శిస్తూ వీరోచితమైన సాహసాన్ని మొక్కవోని నిబ్బరాన్ని, ధైర్యాన్ని కొనియాడదగిన నిశ్చితత్వాన్ని ప్రదర్శించి వారు మహర్ సైనికులకి శాశ్వతమైన గుర్తింపును తెచ్చారు. ఇద్దరిలో ఎవరి కీర్తి గొప్పదో చెప్పడం కష్టం. అది భారతీయ సైనికులదో లేక అంతటి విధేయతను, విశ్వాసాన్ని పొందేలా వ్యవహరించిన బ్రిటీష్ ఆఫీసర్లదా? (భారతీయ సైనికులలో అధికులు మహర్లు) అంటూ మేజర్ జె.టి.గోర్మన్ తన హిస్టారికల్ రికార్డ్ ఆఫ్ ది సెకండ్ బెటాలియన్ ఫోర్త్ బాంబే గ్రెనెడీర్స్, 1796–1933లో పేర్కొన్నారు. ఆనతి కాలంలోనే కోరెగాంవ్ చర్యకున్న ప్రాముఖ్యతను గుర్తించారు. కోరెగాంవ్‌లో మొదటి తూటా పేలిన స్థలంలో 65 అడుగుల ఎత్తు, 32 చదరపు అడుగుల వెడల్పు వున్న స్మృతి చిహ్నాన్ని నిర్మించాలని తలపెట్టారు. దీనికి 1821 మార్చి 26న పునాది రాయి వేశారు. ఈ దళం సాహసానికి స్మృతిగా ఈ స్థూపాన్ని నిర్మించారు. ఈ సాహసాన్ని కొనసాగించే ఉద్దేశంతో దీనిని నెలకొల్పారు. ఈ చిహ్నంపై యుద్ధ క్షేత్రంలో మరణించిన, గాయపడిన వారి పేర్లను చెక్కాలని నిర్ణయించారు. 'భారతీయ సైన్యానికి' అని చెక్కిన ప్రత్యేక మెడల్ 1851లో జారీ అయింది. 'కిర్కీ' 'కోరెగాంవ్' జ్ఞాపకార్థం ఆ మెడల్ రెండు వైపులా వారి పేర్లు చెక్కారు. బాంబే ఆర్మీ ఆపరేషన్లలో మహర్లు పాల్గొనడం కొనసాగించారు. వారికి వృత్తిపట్ల అచంచలమైన నిబద్ధత, సాహసాలను ఇది రుజువు చేస్తోంది. వారు కథియవార్ (1826) ముల్తానం, గుజరాత్ (1849), కాందహార్ (1880) యుద్ధ క్షేత్రాలలో తమ సాహసోపేతమైన పోరాటంతో గొప్ప పేరు ప్రఖ్యాతులను సంపాదించారు. మొదటి, రెండవ అఫ్ఘాన్ యుద్ధాలలో, మియానీ యుద్ధం (1843), పెర్షియా యుద్ధం (1856–57)లో బాంబే ఆర్మీ పాల్గొన్నది. ఈ సేనలకు చెందిన సైనికులు చైనా (1860) ఆడెన్ (1865), అబిసీనియా (1867)లకు వెళ్ళారు. తన నేతృత్వంలో సింధ్‌పై సాధించిన విజయంలో 25 బాంబే నేటివ్ ఇన్‌ఫాంట్రీ (పదాతి దళం) చేసిన సాహసాలను జనరల్ సర్ ఛార్లెస్ నేపియర్ మరువలేదు. అస్పృశ్యులు వీరోచితమైన జాతులు అని అంబేడ్కర్ తన అస్పృశ్యులవాడలో నిరూపించారు. పల్నాటి యుద్ధంలో తెలుగు నేలలో దళితులే పాల్గొన్నారు. కృష్ణ దేవరాయల సైన్యంలో ఏనుగులను, గుర్రాలను నడిపింది దళితులే. ముఖ్యంగా పల్నాటి వీర చరిత్రలో కన్నమదాసు సైన్యాధ్యక్షుడు ఆయన ఉపయోగించిన కత్తి ఇప్పటికి కారంపూడిలో వుంది. దళితులు అస్పృశ్యులు కాదని నిరూపించాడు. డా।। అంబేద్కర్ కృషి వలన అస్పృశ్యత ఒక నేరంగా రాజ్యాంగం పరిగణిస్తూ వుంది. కాని భారతదేశంలో లక్షలాది గ్రామాలలో ఇంకా అస్పృశ్యత వెన్నాడుతూనే వుంది. ఎన్నో హోటళ్ళలో గ్లాసులు అస్పృశ్యులకు వేరుగా వుంచుతున్నారు. ప్రభుత్వం పనిగట్టుకొని ఊరికి దూరంగా ఇళ్ళు కట్టిస్తూ అస్పృశ్యతను ఆచరిస్తూ వుంది. రాజ్యాంగనీతి నేతిబీర సూక్తిగా మిగులుతూ వుంది. డా।।అంబేడ్కర్ రాజ్యాంగ చర్చల సందర్భంగా సోషలిస్టు సిద్ధాంతాల నుండి రాజ్యాంగం రూపొందిందనీ శాసనాధికారం నుండి సోషలిజాన్ని సాధించాలని పేర్కొనడం జరిగింది. కాని ఆచరణలో ధనస్వామిక శక్తుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతూ వుంది. భారత రాజ్యాంగంలో 21వ ఆర్టికల్‌ను వివరిస్తూ డా।।అంబేడ్కర్ "ప్రభుత్వ సొమ్మును మత బోధకులకు, మత కార్యకలాపాలకు ఉపయోగించరాదు. మత బోధలకు సంబంధించి స్వయంగా లేక ప్రయివేటు సంస్థల ద్వారా ప్రభుత్వం ఖజానా డబ్బును ఖర్చు చేయడానికి వీలులేదు" అని స్పష్టం చేసారు. దీనికి పూర్తిగా, భిన్నంగా ఈనాడు జరుగుతూ వుంది. ప్రభుత్వ ప్రచార సాధనాలయిన రేడియో, టి.వి., మొదలయిన వాటిలో మత ప్రచారం చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఆనాడు డా।।అంబేడ్కర్ వివరించిన దానికి పూర్తి భిన్నంగా జరుగుతూ వుంది. సెక్యులరిజమంటే "మత ప్రమేయం లేని రాజ్యం' అని అర్థము. ఈనాడు ప్రభుత్వం పూర్తిగా మతపరంగా వ్యవహరిస్తూ వుంది. ఇది భారత రాజ్యాంగ శిల్పి డా।। అంబేడ్కర్‌కు, ఆయన ఆలోచనలకు పూర్తిగా వ్యతిరేకమయిన విషయం. అందుకే రానురాను అంబేడ్కర్ యొక్క అవసరం పెరిగింది. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఆయనను మేధావిగా గుర్తించడమే కాక ఆయన ఆర్కిటెక్చర్ పెరిగింది. ఈ రోజున లండన్ లోని ఇండియన్ హౌస్‌లో ఆయన బంగారు విగ్రహం వుంది. లండన్ పార్లమెంట్ ఎదురుగా ఆయన నిలువెత్తు విగ్రహం వుంది. ఇండియన్ పార్లమెంట్ ఎదురుగా కూడా ఆయన నిలువెత్తు విగ్రహం వుంది. ఇవాళ హైద్రాబాద్ నడిబొడ్డులో అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం వెలుగులీనుతుంది. ఈ రోజు విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల విగ్రహం జనవరి 14వ తేదిన ఆవిష్కరించబడుతుంది. ఈ నిర్మాణమంతా ఆయన రాజ్యాంగ నిర్మాణ దక్షతకు, ప్రతిభ సామర్థ్యానికి ఆయన సాంస్కృతిక విప్లవ పతాకగా గుర్తిస్తున్న సందర్భంగా కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఆయన విగ్రహాలు కుల, మతాలకు అతీతంగా లౌకికవాద భావనకు నిలువెత్తు సాక్ష్యంగా నిరంతరం వెలుగుతూనే వున్నాయి. ఈనాడు ఆయన భావజాల విప్లవం కూడా అవసరం. మనమందరం ఆయన వర్ధంతికి నివాళిగా ఆయన సిద్ధాంతాలైన కుల నిర్మూలనా, అస్పృశ్యతా నివారణా, ఆర్థిక సమత, మానవ హక్కుల పోరాట దీక్షలతో బహుజన సాధికారిత రాజ్యాధికార భావనలతో ముందుకెళ్ళాల్సిన చారిత్రక సందర్భమిది. అందుకే ఈ వర్ధంతికి ఆయన వెలుగుల బాటలో నడుద్దాం. సమతా సామ్రాజ్యాన్ని నిర్మిద్దాం.



**కత్తి పద్మారావు.**

## అరుణ చంద్రుడు..

చైతన్య జీవనదులన్నీ
కలిసిన సంగమంలా
చెమట నెత్తురు కన్నీటితో
ఎగసిపడే ఎర్రసముద్రాన్ని
నేను చూసాను
నినదించే
జనజాగత పతాకాలను చూసాను
ఆ ఎర్రమందారం తోటనా
గుండెల్లో పూచింది
ఈ కార్తీక పౌర్ణమి రోజు
అరుణవర్ణ చంద్రుడు ఉదయించాడు
కార్మికులు కర్షకులంటే
ఈ నేలతల్లి చేతిలో కంకీ కొడవలి
ఆ కొడవలి వరికోతలే కాదు
అవినీతి అణచివేత రాజ్యహింస
అహంకారాలను కోయగలదు
గాజాలో కనిపించిన విధ్వంసమైతే
భరతభూమిలో అధికారం
అగుపించని మందుపాతర
స్వేచ్ఛను మానవహక్కులను పాతరేస్తూ
కార్మికులు కర్షకులు
దేశానికి రెండు కళ్ళైతే
కనుగుడ్లు బయటకొచ్చి
నెత్తురోడుతున్న భరతమాత
అన్యాయాలపై అక్రమాలపై
అవినీతి రాజ్యంపై తిరగబడే
ఆ శ్రమ పాదముద్రలకు
కదిలే అగ్నిపూల చెట్లకు
ఎగిరే ఆ నెత్తుటి జెండాలకు
నా లాల్ సలామ్
ఇప్పుడు దేహాలు హదయాలే కాదు
దేశమే యుద్ధభూమిలో
మన చేతిలో ఓట్లే బోయీలై
ప్రజాస్వామ్యాన్ని పల్లకిలో ఊరేగిద్దాం!



**– నరికొండ నరసింహరాజు**

# ఆరు నెలల క్రితం లోపలికి రాకుండా... ఇవాళ...



హైదరాబాద్, డిసెంబర్ 8, :ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయి అనే సామెత తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ విషయంలో నిజమైంది. పాత సచివాలయం తనకు అచ్చిరాదని, సచివాలయానికి వెళ్లకుండా దాదాపు 9 ఏళ్లు పాలన సాగించిన కేసీఆర్, సుమారు రూ.600 కోట్ల రూపాయలతో కొత్త సచివాలయం నిర్మించారు. పాత సచివాలయం బాగానే ఉన్నా.. దానిని తొలగించారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న కొత్త సచివాలయం ప్రారంభించారు. దానికి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేశారు. ఈ క్రమంలో మే 1వ తేదీన పలు సమస్యలను మునిసిపల్ ముఖ్య కార్యదర్శిని కలిసేందుకు విన్నవించేందుకు మల్కాజ్‌గిరి ఎంపీగా, టీపీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి కొత్త సచివాలయానికి వెళ్లారు. కానీ, కేసీఆర్ సర్కార్ రేవంత్‌రెడ్డిని కొత్త సచివాలయంలోకి అనుమతించలేదు. పోలీసులను అడ్డు పెట్టుకుని రేవంత్‌రెడ్డి రాకుండా ఆపింది. అనుమతి లేకుండా వచ్చారని పోలీసులు రేవంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఔటర్ రింగ్ రోడ్డు టోల్ వసూళ్లను 30 ఏళ్లపాటు లీజుకు ఇచ్చిన అంశంపై అధికారిక సమాచారం కోసం మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్‌ను కలిసి ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకుంటానంటూ రేవంత్‌రెడ్డి సచివాలయానికి బయలు దేరారు. నూతన సచివాలయం విషయానికి రేవంత్ వస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు అనుమతి లేదంటూ పోలీసులు ఏకంగా కిలోమీటర్ దూరంలోని టెలిఫోన్ భవన్ వద్ద అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, రేవంత్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఓఆర్ఆర్‌ను 30 ఏళ్లపాటు లీజుకు ఇచ్చిన అంశంలో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై తాను మునిసిపల్, హెచ్ఎండీఏ అధికారులను కలిసి సమాచార హక్కు కింద దరఖాస్తు చేసేందుకు వెళుతున్నానని పోలీసులతో రేవంత్ చెప్పారు. ఒక ఎంపీ అయిన తనకు సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. తాను ఒక్కడినే వెళ్లి అధికారులను కలుస్తానని, అవసరమైతే పోలీసు వాహనంలోనే తీసుకెళ్లి తీసుకురావాలని కోరారు. అయినా పోలీసులు అంగీకరించలేదు.ఆరు నెలల క్రితం సచివాలయానికి రాకుండా అడ్డుకున్న పోలీసులే నేడు రేవంత్‌రెడ్డికి సెల్యూ? చేసి స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ 64 సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చింది. గురువారం మధ్యాహ్నం 1:21 నిమిషాలకు రేవంత్ సీఎంగా ప్రమాణం చేశారు. మరో 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ఏఐసీసీ సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. సాయంత్రం సీఎం హోదాలో సొంత కారులోనే రేవంత్‌రెడ్డి సాయంత్రం సచివాలయానికి వచ్చారు. ఆ కారుకే పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. సచివాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి సెక్రెటేరియట్‌లోకి రేవంత్ అడుగుపెట్టారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం మొదటి గేటు నుంచి ప్రధాన భవనం వరకు నడుచుకుంటూ వెళ్లారు. సచివాలయం మొత్తం ఆయన కలియతిరిగారు. అనంతరం ఆరో అంతస్తులోని తన క్యాబిన్‌లోకి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు పూజలు చేశారు. రేవంత్‌ను ఆశీర్వదించారు.

# ఆరు గ్యారంటీలు అమలు ఎలా..?

హైదరాబాద్, డిసెంబర్ 8, :కర్ణాటకలో జెండా ఎగరవేసిన కాంగ్రెస్ ఆ తర్వాత తెలంగాణనే పెట్టుకుంది. అందుకు తగ్గటే వర్కౌట్ చేసింది. పక్కా వ్యూహాలతో ముందుకొచ్చింది. అనుకున్నట్లే? తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసింది. ఏడాది కాలంగా? కీలకమైన డిక్లరేషన్లతో పాటు? హామీలతో ప్రజల్లోకి వెళ్లే పని పెట్టుకున్న కాంగ్రెస్?. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను దెబ్బకొట్టింది. తొలిసారిగా తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అయితే? కాంగ్రెస్ అధికారంలోకి రావటంలో ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ కార్డే కీలకంగా మారిందనే చెప్పొచ్చు.తొలిసారిగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ గురువారం అధికారికంగా సీఎంతో పాటు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణం సందర్భంగా? సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు? సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం? ఆరు గ్యారెంటీల హామీల అమలే అని అర్థమవుతోంది.

కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు :

1. మహాలక్ష్మి
- ఈ పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం.
- రూ.500లకే గ్యాస్ సిలిండర్.
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం.

2. రైతు భరోసా
- ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 పెట్టుబడి సాయం.
- ఏటా వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఆర్థిక సాయం.
- వరి పంటకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటన.

3. గృహజ్యోతి
- ఈ పథకం కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్ల కరెంటు ఉచితం.

4. ఇందిరమ్మ ఇళ్లు
- ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం.
- తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం.

5. యువ వికాసం
- విద్యా భరోసా కార్డు కింద విద్యార్థులకు రూ. 5 లక్షల పరిమితితో విద్యా భరోసా కార్డు.
- ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు.

6. చేయూత
- పింఛనుదారులకు నెలకు రూ.4,000 పింఛను.
- ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీల అమల్లో ఉన్న 'మహాలక్ష్మి' స్కీమ్ పై అప్పుడే చర్చ మొదలైంది. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వటంతో పాటు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అనేది ఎప్పట్నుంచి ప్రారంభమవుతుందనే దానిపై చర్చ నడుస్తోంది. ఇప్పటికే రైతుబంధు నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతుభరోసా ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్? ఎప్పుడు ఈ నిధులను జమ చేస్తుందనేది కూడా ఆసక్తికరంగా మారింది. ఒకవేళ జమ చేస్తే? కౌలు రైతులను కూడా పరిగణనలోకి తీసుకుంటారా అనే దానిపై కూడా చర్చ షురూ అయింది. ఇవేకాకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పాటు? ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ల పెంపు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ అనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే వీటన్నింటి విషయంలో రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్? ఎలాంటి కార్యాచరణతో ముందుకెళ్లబోతుందనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారిందనే చెప్పొచ్చు?!

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంచాల్ మండల్ జాపాల గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, నా విజయం కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని కార్యకర్తను గుర్తుంచుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మంచాల్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సొప్పరిదశరథ ముదిరాజ్, ఓరుగంటి లింగం గౌడ్,ఓరుగంటి మహేష్ గౌడ్, కుర్మ బిక్షపతి, నోముల కృష్ణ, మాదం శంకర్, నోముల రమేష్, మంతనీ పరమేష్,చేతళ్ళ సతీష్ పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న ఆత్మహత్యలు



హైదరాబాద్, డిసెంబర్ 8, : మగాడు.. మనసులో ఎన్ని సమస్యలు, కష్టాలు ఉన్నా.. అన్నింటిని మౌనంగా భరిస్తూ పైకి నవ్వుతూ కవిస్తూ ఉంటాడు. బాధ్యతలు, బరువులు మోస్తూ సమాజంలో కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉంటారు. వేరుమగధీరడుగా విలిపించుకుంటూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎదుర్కొంటూ పైకి గంభీరంగా కనిపిస్తాడు. కానీ అలా కనిపించడానికి లోలోన నలిగిపోతుంటాడు. వాటిని భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాడు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో? 2022 గణాంకాలు పురుషుల ఆత్మహత్యల గురించి సంచలన విషయాన్ని బయటపెట్టాయి. జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, కొన్ని సార్లు కష్టాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్న వారిలో పురుషులు ఎక్కువగా ఉన్నారని ఎన్‌సీఆర్‌బీ తెలిపింది. ముఖ్యంగా సిటీలో నమోదైన ఆత్మహత్య కేసుల్లో మహిళల కంటే పురుషులవే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నాయి. బాధ్యతలు, బరువులు, ఒత్తిడి, విరక్తి ఎక్కువగా ఉండడం, కొన్ని సార్లు మనోనిబ్బరం బలహీనంగా ఉండడం ఇందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ లో 2022లో మొత్తం 544 ఆత్మహత్య జరిగాయి. ఇందులో పురుషులు ఏకంగా 433 మంది ఉన్నారు. 111 మంది మహిళలు ఉన్నట్లు విడుదలైన ఎన్‌సీఆర్‌బీ గణాంకాల్లో తేలింది. మొత్తం ఆత్మహత్యల్లో పురుషులు దాదాపు 80 శాతం ఉన్నట్లు వెల్లడైంది. అంతే కాదు ఆత్మహత్యల సంఖ్యలో దేశంలో హైదరాబాద్ పదో స్థానంలో ఉంది. కష్ట, నష్టాలను సులువుగా ఎదుర్కొనే పరుషులు కొన్ని సార్లు నిరాశ, నిస్పృహలతో క్షణిక కాలంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జీవితాన్ని అర్ధాంతరంగా ముగించేస్తున్నారు.దేశ వ్యాప్తంగా గత ఏడాది 1,70,924 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి కేవలం రికార్డులకెక్కినవి మాత్రమే. రికార్డుల్లో చేరనివి ఇంతకు మించే ఉంటాయని అంచనా. అధికారిక గణాంకాల ప్రకారం 9,980 బలన్మరణాలు రాష్ట్రంలో జరిగాయి. మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీ 3367 ఆత్మహత్యలతో ప్రథమ స్థానంలో ఉంది. బెంగళూరు (2313) ద్వితీయ స్థానంలో ఉండగా, సూరత్ (1004) మూడో స్థానంలో ఉంది. హైదరాబాద్ విషయానికి వస్తే 544 మంది ఆత్మహత్య చేసుకోగా అందులో పురుషులు 433, మహిళలు 111 మంది ఉన్నారు. మహిళల కంటే పురుషులు 4 రెట్ల సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ బలవన్మరణాలకు కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు కారణాలుగా నిలుస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా బలవన్మరణాలు జరుగుతున్నాయని, ఇందులో కుటుంబ కలహాలతో జరిగే మరణాలు ఎక్కువగా ఉన్నాయి.గత ఏడాది సిటీలో జరిగిన ఆత్మహత్యల్లో 20.5 శాతం అప్పులు, బ్యాంకు రుణాలు తీర్చలేకపోవడం వంటి కారణాల వల్లే జరిగాయి. వివాహేతర సంబంధాల కారణంగా ముగ్గురు పురుషులు ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ కలహాలతో 120 మంది ఆత్మహత్య చేసుకోగా వారిలో 87 మంది పురుషులు ఉన్నారు. అనారోగ్య కారణాలతో 138 మంది సూసైడ్ చేసుకోగా వీరిలో మగవారు 100 మంది ఉన్నారు. సన్నిహితులు చనిపోయారనే కారణంతో ఏడుగురు పురుషులు, ఎనిమిది మంది మహిళలు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమ వ్యవహారాల వల్ల ఆత్మహత్య చేసుకున్న వారిలో మహిళల కంటే పురుషులు ఎక్కువ ఉన్నారు. ప్రేమ కోసం గత ఏడాది ఏడుగురు బలన్మరణం చెందారు. నిరుద్యోగం సైతం మగాళ్ల చావుకు కారణమవుతోంది. 13 మంది పురుషులు ఉద్యోగాలు రావడం లేదని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యల గురించి పోలీసులు స్పందిస్తూ.. రాష్ట్ర పోలీసులు ఇచ్చే జాబితా ఆధారంగా ఎన్‌సీఆర్‌బీ నివేదిక రూపొందిస్తుందన్నారు. చాలా ఆత్మహత్యలకు అసలు కారణాలు వెలుగులోకి రావని, కొన్ని ఉదంతాలు అసలు పోలీసు రికార్డుల్లోకే ఎక్కువని వెల్లడించారు. కుటుంబ వ్యవహారాలు, విఫల ప్రేమలు, వివాహేతర సంబంధాలతో జరిగిన బలన్మరణాలు బయటకు రాకుండా కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తారని తెలిపారు.

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

## 17 నుంచి తిరుప్పావై...



తిరుమల, డిసెంబర్ 8, :తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో నెల రోజులపాటు సుప్రభాతం కాకుండా తిరుప్పావై జరగనుంది. డిసెంబరు 17 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాసం కావడంతో సుప్రభాతం స్థానంలో తిరుప్పావై సేవ జరగనుంది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 17 తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానుండగా టీటీడీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. డిసెంబరు 17 ఉదయం నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదించనున్నారు. ధనుర్మాస ఘడియలు 2024 జనవరి 14న ముగియనున్నాయి. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి గంటన్నర ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారట. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉండగా నెలరోజులు ఆండాళ్ తిరుప్పావై పారాయణం జరగనుంది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరుకాగా ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం కాగా తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకొకటి చొప్పున అర్చకులు నివేదిస్తారు. ఈ సమయంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

# ఏపీలో డ్యూయల్ ఓటు రచ్చ..

విజయవాడ, డిసెంబర్ 9, :తెలుగు రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వారి వ్యవహారం ఇప్పుడు ఏపీలో రాజకీయ అంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగి ఉన్న వారికి స్వస్థలంతో పాటు ఉద్యోగం, ఉపాధి, విద్యాభ్యాసం కోసం తెలంగాణలో స్థిరపడిన ప్రదేశంలో కూడా ఓటు హక్కును పొందారు. ఇలా ఏపీ స్థానికత కలిగిన వారిలో ఎందరికి తెలంగాణలో ఓటు హక్కు ఉందనే విషయంలో అధికారిక లెక్క లేకపోయినా రకరకాల అంచనాలు మాత్రం ఉన్నాయి. 2018లోనే ఈ అంశం తెరపైకి వచ్చినా అప్పట్లో ఎన్నికల సంఘం ఈ అంశాన్ని చూసి చూడనట్టు వ్యవహరించింది. 2018 చివరిలో తెలంగాణ అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు జరిగాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఉమ్మడి రాష్ట్రంలోనే సాధారణ ఎన్నికలు జరిగాయి. భౌగోళిక సరిహద్దులు, నియోజక వర్గాల ఆధారంగా రెండు రాష్ట్రాలకు ఫలితాలను వెల్లడించారు. 2018లో మాత్రం ఆర్నెల్ల ముందే తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. 2018 ఎన్నికల నాటికి తెలంగాణలో దాదాపు 30లక్షల మంది ఆంధ్రా స్థానికత కలిగిన వారు ఉంటారని అంచనాలు ఉన్నాయి. వారిలో 8 నుంచి 12లక్షల మందికి తెలంగాణతో పాటు ఏపీలో కూడా ఓటు హక్కు ఉందని పలు రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశాయి. అయితే ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత లభించలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండటంపై పార్టీలు అభ్యంతరం తెలిపాయి. ఇది ఫలితాలను తారుమారు చేసే స్థాయిలో ఉందని ఆందోళన వ్యక్తం చేసినా ఈసీ చేతులెత్తేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే సారి ఎన్నికలు జరగవు కాబట్టి పెద్దగా నష్టం ఉండదని అప్పట్లో ఏపీలో ఎన్నికల సంఘం ప్రధాన అధికారిగా పనిచేసిన గోపాల కృష్ణ ద్వివేది వివరణ ఇచ్చారు. ఓటు హక్కును నిరాకరించడానికి సహేతుకమైన కారణాలు ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏపీలో మళ్లీ ఓట్ల విషయంలో మళ్లీ అలజడి మొదలైంది. గత కొద్ది రోజులుగా అధికార పార్టీ నేతలు ఎన్నికల సంఘం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 40లక్షల మంది నివసిస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. వీరిలో ఎక్కువ మంది హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. దాదాపు పది లక్షల మందికి ఏపీలో ఓటు ఉంటుందని అనుమానిస్తున్నారు. డిసెంబర్ చివరి నాటికి దేశవ్యాప్తంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించాల్సి ఉండటంతో రాజకీయ పార్టీలు ఓట్ల తొలగింపుకు హడావుడి మొదలుపెట్టాయి. పార్లమెంటు ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా మార్చి, ఏప్రిల్ నెలల్లో జరగాల్సి ఉంది. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటనకు ముందే రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారిని గుర్తించి తొలగించాలని అధికార వైసీపీ డిమాండ్ చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నాటికి హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్ర ఓటర్లు ఏపీలో ఓటు హక్కును వినియోగించు కోడానికి వస్తారని ఆ పార్టీ అనుమానిస్తోంది. నవంబర్ 30వ తేదీ నాటికి తెలంగాణ ఓటర్ల జాబితాలో ఓటు హక్కు ఉన్న వారిని ఏపీలో జరిగే ఎన్నికల్లో ఓటు వేయకుండా చూడాలని ఈసీకి ఫిర్యాదు చేసింది. జాబితాలో ఉన్నా, స్థానికంగా నివసించని వారి ఓటును ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నా రకరకాల కారణాలతో బిఎల్వోలు తొలగించకుండా వదిలేస్తున్నారు. ఉపాధి కోసం వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓట్లను స్థానికంగానే కొనసాగించడంపై రకరకాల ఒత్తిళ్లు ఉంటున్నాయి. స్థానిక నేతల ఒత్తిడితో పాటు ఓటర్ల వినతులతో వాటిని కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో స?థానికత ధృవీకరణ కోసం ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఉంటున్నా మిగిలిన రాష్ట్రాలతో పెద్దగా సమస్య లేదని ఎన్నికల సంఘం చెబుతోంది.

# జీవన్ రెడ్డిపై మరో ఫిర్యాదు



నిజామాబాద్, డిసెంబర్ 8, :నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లోని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాల్ కు ఆర్టీసీ అధికారులు నోటీసులు ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి జీవన్ మాల్ అనే షాపింగ్ మాల్ ఉంది. అయితే, ఆర్టీసీకి సంబంధించిన స్థలంలో జీవన్ రెడ్డి ఈ మాల్ నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆర్టీసీకి జీవన్ మాల్.. ఎనిమిది కోట్ల రూపాయలను బకాయి పడ్డట్లు సమాచారం. రూ. 8 కోట్ల బకాయిలు చెల్లించని కారణంగా ఏ క్షణమైనా సీజ్ చేస్తామని మాల్ ఎదుట మైక్ లో అనౌన్స్ చేశారు అధికారులు. దీంతో.. షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న వ్యాపారస్తులకు ఖాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో.. మాల్ వ్యాపారంలో అయోమయంలో ఉన్నారు. మరోవైపు.. మాల్ ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమవుతున్నారు. జీవన్ రెడ్డి మాల్ కు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు. విద్యుత్ శాఖకు రూ. 2 కోట్ల బకాయి ఉండడంతో గతంలో నోటీసులు అందించారు. అయితే.. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఆర్మూరు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండు సార్లు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఆయన ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా మారిందన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్మూరులో ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకుని మాల్ నిర్మించారు. నిబంధనల ప్రకారం అద్దెలు చెల్లించాల్సి ఉన్నా చెల్లించడం లేదు.. కరెంట్ బకాయిలు కూడా చెల్లించడం లేదు. కానీ ఆ మాల్ లోని థియేటర్లను.. దుకాణాలను అద్దెకు ఇవ్వడం ద్వారా భారీ ఆదాయాన్ని పొందుతున్నారు. కానీ ఇంత కాలం అధికారంలో ఉండటం వల్ల ఆర్టీసీ అధికారులు.. కరెంట్ ఉద్యోగులు .. గట్టిగా అడగలేకపోయారు. ఏమైనా అంటే ప్రభుత్వం వైపు నుంచి వేధింపులు ఉంటాయన్న కారణంగా ఆగిపోయారు . కానీ పది కోట్లకుపైగా రావాల్సి ఉండటంతో ప్రభుత్వం మారగానే అధికారులు కొరడా ఝుళిపించారు. అదే సమయంలో.. ఆర్మూరులో ఆయన కూడా స్వయంగా ఓడిపోయారు. ఏకంగా మూడో స్థానానికి పడిపోయారు. మొదటి స్థానంలో బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నిలిచారు. రెండో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నారు. దీంతో ఇక ఆయన పవర్ పోయిందనుకుని అధికారులు బకాయిల కోసం రంగంలోకి దిగారు. తన మాల్ సీజ్ చేయడంపై జీవన్ రెడ్డి ఇంకా స్పందించలేదు. ఏకంగా పది కోట్ల రూపాయలు కట్టాల్సి ఉండటంతో ఆయన కూడా ఏమీ చెప్పడం లేదు. మీడియాకు అందుబాటులోకి రాలేదు.

# స్పీకర్ గా గడ్డం..!



హైదరాబాద్, డిసెంబర్ 8,: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణీస్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో రేవంత్ రెడ్డితా పాటు పలువురు మంత్రులతో గవ్నరర్ తమిళిసై ప్రమాణం చేయించారు. ఇక ఇదిలా ఉంటే స్పీకర్ పదవి ఎవరికి దక్కుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తిని రేపింది. ఈ పదవిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను స్పీకర్ గా ఎంపిక చేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. రేపోమాపో ఆయన స్పీకర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదన చారికి అవకాశం దక్కగా 2018లో పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ కు తొలిసారి అధికారం దక్కగా గడ్డం ప్రసాద్ కుమార్ కు దక్కినట్లు అయింది. గడ్డం ప్రసాద్ కుమార్ గతంలో మంత్రిగా కూడా పని చేశారు. ఇయన వికారాబాదు జిల్లా మర్పల్లి గ్రామంలో జన్మించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్.. రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో జన్మించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న గడ్డం ప్రసాద్.. 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో గడ్డం ప్రసాద్ మంత్రిగా పనిచేశారు. 2012లో సీఎంగా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లోనూ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం ప్రసాద్ కుమార్ వరుస ఓడిపోయారు. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. కాగా.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ.. వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రెండు సార్లు మంత్రిగా చేసిన అనుభవం ఉండడంతో కాంగ్రెస్ అధిష్ఠానం గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్పీకర్ బాధ్యతలు అప్పగించింది. తాండూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1984లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి. సంజీవరావు పై గెలిచి తొలిసారి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.

# పోయిన మూడు మొబైల్ పోన్లు రికవరీ




ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని ఇబ్రహీంపట్నం పోలీసులు కేవలం కొన్ని రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ లు తిరిగి రాబట్టారు. రాష్ట్ర పోలీసు శాఖ అందు బాటులోకి తీసుకువచ్చిన నూతన సీ ఈ ఐ ఆర్ యాప్ మొబైల్ ఫోన్ రికవరీ కి ఎంతగానో ఉపయోగపడింది. ఇబ్రహీంపట్నం కి చెందిన మల్లేశ్ , ముభిన్ సంబందించిన మొబైల్ ఫోన్ లు మరియు నరసింహ శివన్న గుడ, మర్రిగుడ సంబంధించిన ఫోన్ లు పోగొట్టుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులుసీ ఈ ఐ ఆర్ యాప్ ను వినియోగించి ఐ ఎం ఈ ఐ నెంబర్ ఆధారంగా వారి మొబైల్స్ రికవరీ చేసారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సిఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ చోరీకి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. వీలైనంతవరకు మొబైల్ ఫోను రికవరీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముగ్గురు వ్యక్తులు పడి పోయినమొబైల్ ఫోన్ రికవరీలో అడ్మిన్ యస్ ఐ. మారయ్య, హేడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, రిసెప్షన్ కానిస్టేబుల్ లు కవిత, బాబురావు, క్రైమ్ స్టాఫ్ నగేష్ ఎంతో కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు రికవరీలో ఇబ్రహీంపట్నం పోలీసులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు.

# నేడు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం




అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబరు 9 న జరుపుకుంటారు. దీనిని 2003 అక్టోబరు 31 న ఐక్యరాజ్యసమితి నిర్వహించిన "అవినీతి వ్యతిరేక సదస్సు" ద్వారా నిర్ణయించారు. అవినీతి ప్రభావం అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం, హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడం లో, పాలనావ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ, సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు. అనుమానాస్పద లావా దేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించు కోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు. ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి. ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధి విధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలా శాఖల్లో ప్రకటించారు. వీటిని సక్రమంగా అమలుజరిగేలా కార్యాచరణ ఉండాలి. పారదర్శకతకోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాహుల్.. పోటీ ఎక్కడ నుంచి...

న్యూఢిల్లీ, డిసెంబర్ 8,: ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసాయి. ఇక ఇప్పుడు దేశంలోని అన్ని పార్టీల దృష్టి మరికొద్ది నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలపై పడింది. దేశంలోని జాతీయ హోదా కల్గిన ప్రధాన రాజకీయ పార్టీలు, కూటములు ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహ, ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. ఈ స్థితిలో కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ ఈసారి ఎక్కణ్ణుంచి పోటీ చేస్తారన్న అంశం ఆసక్తి రేకెత్తిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీతో పాటు కేరళలోని వాయనాడ్‌లో పోటీ చేశారు. గాంధీ కుటుంబానికి కంచుకోటగా చెప్పుకునే అమేఠీలో రాహుల్ గాంధీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోగా, వాయనాడ్‌లో గెలుపొంది పరువు దక్కించుకున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన తర్వాత.. రాహుల్ గాంధీకి మిత్రపక్షాలు, రాజకీయ విశ్లేషకులు సహా సమాజంలోని వివిధ వర్గాల నుంచి అనేక సలహాలు, సూచనలు అందుతున్నాయి. ముఖ్యంగా రాహుల్ ఎక్కణ్ణుంచి పోటీ చేయాలన్న విషయంపై ఒక్కొక్కరు ఒక్కోలా సలహాలిస్తున్నారు. రాహుల్ గాంధీ ఈసారి కేరళ (వాయనాడ్) నుంచి కాకుండా హిందీ బెల్ట్ రాష్ట్రాలుగా పేరొందిన ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎక్కడో ఒక చోట నుంచి పోటీ చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శి డి. రాజా సూచిస్తున్నారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో బలమైన శక్తిగా మారిన బీజేపీకి వీలైనంత గట్టి కౌంటర్ ఇవ్వాలంటే రాహుల్ గాంధీ అక్కణ్ణించి పోటీ చేయడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఐ.ఎన్.డి.ఐ.ఎ.కూటమిలో మిత్రపక్షం గా ఉన్న సీపీఐ చేస్తున్న ఈ సూచనకు కారణం.. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు రెండూ బీజేపీ వ్యతిరేక విపక్ష కూటమిలోనే ఉన్నాయి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) బలమైన పార్టీలు. అసెంబ్లీ ఎన్నికల విషయంలోనే కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య వైరం ఉంటుంది తప్ప లోక్‌సభ ఎన్నికలకు ఈసారి ఎలాగూ కలిసే పోటీ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ అక్కడ పోటీ చేసినా చేయకపోయినా ఎవరికీ వచ్చే నష్టమూ లేదు, అదనంగా ఒనగూరే ప్రయోజనమూ లేదు. అందుకే ఉత్తర్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో పోటీ చేస్తే బీజేపీకి వ్యతిరేకంగా గట్టి పోటీ ఇవ్వవచ్చన్నది డి. రాజా మనోగతం. అంతేకాదు, పదేళ్ల బీజేపీ పాలనపై ఏర్పడే వ్యతిరేకత, కాంగ్రెస్ ఓటుబ్యాంకుకు తోడయ్యే



మిత్రపక్షాల ఓట్లు.. అన్నీ కలగలిసి బీజేపీ ఖాతాలో పడే సీట్లను లాక్కోవచ్చు అనే వ్యూహం కూడా ఇందులో దాగి ఉంది. డి. రాజా ఈ మాట చెప్పడానికి కూడా కారణం ఉంది. 2014లో నాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో వడోదరతో పాటు ఉత్తర్‌ప్రదేశ్‌లో వారణాసి నుంచి కూడా పోటీ చేశారు. రెండు చోట్లా గెలుపొందిన ఆయన వారణాసి సీటులో ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకుని, వడోదర వదులుకున్నారు. మోదీ పోటీ చేయకముందు ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ప్రభావం అంతగా ఉండేది కాదు. సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల ప్రభావం ఎక్కువగా ఉండేది. మోదీ వారణాసి నుంచి పోటీ చేయడం కారణంగా ఉత్తర్‌ప్రదేశ్ ఒక్కటే కాదు పక్కనే ఉన్న బిహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై కూడా ప్రభావం పడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొత్తం 80 సీట్లలో బీజేపీ ఏకంగా 73 సీట్లు గెలుపొంది ప్రతిపక్షాలను మట్టికరిపించింది. దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న నేత పోటీ చేయడం కారణంగా ఆ నియోజకవర్గంతో పాటు యావత్ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది. రాహుల్ గాంధీ కూడా 2019లో ఇదే సూత్రాన్ని అనుసరించి అమేఠీ (యూపీ)తో పాటు వాయనాడ్ (కేరళ)లో కూడా పోటీ చేశారు. దేశం మొత్తమ్మీద 52 సీట్లు మాత్రమే గెలుచుకోగా.. అందులో అత్యధికంగా 15 సీట్లు ఒక్క కేరళ రాష్ట్రం నుంచే వచ్చాయి. అందుక్కారణం రాహుల్ గాంధీ ఆ రాష్ట్రం నుంచి పోటీ చేయడమే. ఇప్పుడు దక్షిణాదిన ఇండియా కూటమి బలంగానే ఉంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బీజేపీకి అసలు పట్టు లేదు. బలం పెంచుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ పరిస్థితుల్లో రాహుల్ అక్కడ పోటీ చేయడం వల్ల ఒరిగేదేమీ లేదు. అందుకే ఉత్తరాదిన పోటీ చేసి, బీజేపీ జైత్రయాత్రకు బ్రేకులు వేయాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా సూచిస్తున్నారు. రాజా సూచన సంగతి సరే.. ఆయన చెప్పినట్టు ఉత్తరాదిన ఎక్కడో ఒక చోట నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తే.. ఆ సీటు కచ్చితంగా గెలిచి తీరాలి. లేదంటే ఆయన పార్లమెంటులోకి అడుగు పెట్టడానికి కూడా వీలుకాదు. అంటే ఆయన గెలుపుపై గ్యారంటీ ఇచ్చే ఒక సేఫ్ సీట్ కావాలి. కంచుకోట అనుకున్న అమేఠీలోనే బీజేపీ పాగా వేయగలిగింది. ఈ పరిస్థితుల్లో రాహుల్ ఉత్తరాదిన ఎక్కణ్ణుంచి పోటీ చేసినా సరే.. బీజేపీ ఆ సీటుపై ప్రత్యేక దృష్టి పెట్టి, అస్త్ర, శస్త్రాలన్నీ ప్రయోగించి ఓడించేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తుంది. అదే బీజేపీకి పెద్దగా పట్టులేని తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో బీజేపీ ఏం చేసినా సరే వారి పప్పులు ఉడకవు అన్న అభిప్రాయం రాహుల్ గాంధీ కోటరీలో ఉంది. అందుకే ఈసారి కూడా 'వాయనాడ్'ను సేఫ్ సీటుగా ఉంచుకుని, ఉత్తరాదిన మరో సీటు చూసుకోవడం బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఈసారి వయోభారం, అనారోగ్యం రీత్యా సోనియా గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చు. అలాంటప్పుడు ఆమె ప్రాతినిథ్యం వహిస్తున్న రాయ్ బరేలీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కొందరు సూచిస్తున్నారు. తద్వారా రెండు చోట్ల గెలిస్తే దక్షిణాది సీటు వదులుకోవచ్చని, అక్కడ ఉప-ఎన్నికలు వచ్చినా బీజేపీ గెలిచే అవకాశం ఉండదు అన్నది రాజకీయ వ్యూహకర్తల అభిప్రాయం. ఇది ప్లాన్-ఏ. ఒకవేళ ప్రియాంక గాంధీ కూడా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే.. సోనియా గాంధీ సీటును ఆమెకు ఇవ్వొచ్చు. అలాంటప్పుడు యూపీలో మరేదైనా బలమైన సీటులో పోటీ చేయాల్సి ఉంటుంది. అమేఠీలో బీజేపీ గెలుపొందిన తర్వాత ఆ ప్రాంతంపై అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్లను తమ వైపు కట్టిపడేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యూపీలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్‌వాదీ (ఎస్పీ)తో పొత్తు కుదిరితే.. వారి సాంప్రదాయ ఓటర్లైన యాదవులు, బీజేపీ వ్యతిరేక ఓటర్లైన ముస్లింలు ఎక్కువ సంఖ్యలో ఉన్న ఆజంగఢ్, జౌన్‌పూర్ లేదా ఘాజీపూర్‌లలో ఏదో ఒక నియోజకవర్గం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తే సులభంగా గెలుపొందుతారన్నది ప్లాన్-బీ గా కనిపిస్తోంది. ఈ రెండూ కాదు.. అసలు సేఫ్ సీటు కోసం వెతుక్కోవాల్సిన ఖర్మ మనకేంటి అనుకుంటూ ఓడిన చోట గెలుపొందాలి అన్న ఉద్దేశంతో అమేఠీలోనే పోటీకి సిద్ధపడాలని క్యాడర్ నుంచి వస్తున్న సూచన. లేదంటే రాహుల్ పారిపోయాడు అంటూ బీజేపీ ఎద్దేవా చేయడానికి ఆస్కారం ఉంటుంది. అక్కణ్ణుంచే మళ్లీ పోటీ చేయడం ద్వారా పార్టీ శ్రేణులకు కూడా స్థైర్యాన్ని, ఉత్సాహాన్ని ఇవ్వవచ్చు అని కొందరు నేతలు చెబుతున్నారు. ఏదేమైనా లోక్‌సభ ఎన్నికలకు అటూ ఇటుగా మరో 4-5 నెలల సమయం ఉంది. ఈలోగా సమీకరణాలు మారిపోవచ్చు. అప్పటి పరిస్థితులకు తగ్గట్టుగా అప్పుడు నిర్ణయం తీసుకోవడం ఉత్తమం అని పార్టీలో కొందరు సీనియర్లు అంటున్నారు. దీంతో రాహుల్ పోటీ ఎక్కణ్ణుంచి అన్న ప్రశ్నకు సమాధానం ఇప్పుడే దొరికేలా కనిపించడం లేదు.

## కాళేశ్వరంపై ఏసీబీకి ఫిర్యాదు



హైదరాబాద్, డిసెంబర్ 8,: తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బీఆర్‌ఎస్ సర్కార్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని విచారణ చేపట్టాలని తెలంగాణ ఏసీబీకి ఫిర్యాదు అందింది. హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది రాపోలు భాస్కర్ మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, కవిత, మేఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లపై కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఫేక్ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్లు దోపీడీ జరిగిందని భాస్కర్ చెప్పారు. తాగు, సాగునీటి ప్రాజెక్టు పేరిట ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారని భాస్కర్ తెలిపారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరపాలని కోరారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టు పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా ఆర్థిక అవతవకలు జరిగాయని, నకిలీ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందని ఆరోపించారు. తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్ణయం జరిగిందన్నారు. మొత్తం ప్రాజెక్టు పనులు 7 లింకుల కింద 228 ప్యాకేజీలు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అయితే పనులు జరుగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్, ఎంపీగా కవిత ఎన్నికయ్యారని ఆ తర్వాత వీరంతా ప్రాజెక్టు అలైన్మెంట్లు, డిజైన్లు మార్చివేసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిని, అంచనాలను పెంచారని ఆరోపించారు. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవాలని ప్రణాళిక రచించారని దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. ఇలా ప్రభుత్వం మారగానే అలా ఏసీబీకి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. కేసీఆర్ ప్రభుత్వం.. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తాము వచ్చిన తర్వాత అవినీతిని బయటకు తీస్తామని ఆ సంపదను ప్రజలకు పంచుతామని ఎన్నికల ప్రచారంలో చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం బ్యారేజీ వద్ద లీకులు కనిపించాయి. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే ఏసీబీకి ఈ ఫిర్యాదు రావడంతో ఎటువంటి చర్యలు ఉండబోతున్నాయనేది ఉత్కంఠగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు దాదాపుగా లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టు . మేఘా కంపెనీ రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు చేపడుతుంది. ఈ సంస్థలపై ఫిర్యాదు వెళ్లడంతో ఏం జరగబోతోందోనన్న చర్చ ప్రారంభమయింది. తెలంగాణ మంత్రులు సహా అనేక మందిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఎవర్నీ వదిలి పెట్టే అవకాశం ఉండదని కాంగ్రెస్ వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.

## తొలి కేబినెట్ లో సోషల్ ఇంజనీరింగ్



హైదరాబాద్, డిసెంబర్ 8,: తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. అశేష జనవాహిని మధ్య ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, ఆ తర్వాత డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణస్వీకారం చేశారు. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ముగ్గురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ అలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. కేబినెట్ కూర్పులో సామాజిక సమతూల్యం పాటించింది కాంగ్రెస్ పార్టీ. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే...బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా మాల సామాజిక వర్గానికి చెందిన వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ ఖరారయ్యారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ...సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్‌లో చోటు ఆశించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి... కేబినెట్‌లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. ఏడుగురు బీఆర్‌ఎస్, మరో ఏడుగురు ఎంఐఎం, బీజేపీ తరపున ఒకరు ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా, ఎస్సీ సామాజికవర్గం నుంచి మంత్రి పదవి ఆశించిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు...స్పీకర్ పదవి దక్కింది. ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను కేబినెట్ విస్తరణలో మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యమంత్రితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. మరో ఆరు మంత్రి పదువులు ఖాళీగా ఉన్నాయి. ఎవరెవర్ని తీసుకుంటారన్న దానిపై తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి రేపుతోంది. కేబినెట్‌లో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి. మెదక్ నుంచి దామోదరకు చోటు లభించింది.

## మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచిన సంతోషంతో పాదయాత్ర కొనసాగిస్తున్న పైల శ్రీనివాస్ రెడ్డి వారి బృందం


ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచిన సందర్భంగా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూరు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం బొంగులూరు మల్ రెడ్డి రంగారెడ్డి కి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంలో పైల శ్రీనివాస్ రెడ్డి వారి తల్లిగారైన యాదమ్మ యాదగిరి రెడ్డి ల ఆశీర్వాదం తీసుకొని మల్ రెడ్డి రంగారెడ్డి



40 వేల మెజార్టీతో గెలుపొందాడని శ్రీనివాస్ రెడ్డి మొక్కును తీర్చుకోనటానికి బొంగులూరు నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి చేరుకోవాలని పట్టుదలతో పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని పట్టుదలతో యాదగిరిగుట్టకు బయలుదేరారు. వారి బృంద సభ్యులు కౌన్సిలర్ అర్చన రామిరెడ్డి, కౌన్సిలర్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ సభ్యులు యాదగిరి రెడ్డి, ఏ రామారావు, వినోద్ కుమార్, మహేందర్, మధు, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు

ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 10న ( ఆదివారం ) ఉదయం 10.30 గంటలకు బీ ఆర్ ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బొంగుళూర్ కళ్లెం జంగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించే ఈ సమావేశంలో కార్యకర్తలు ,



నాయకులు , ప్రజాప్రతినిధులు , బూత్ కన్వీనర్లు , బూత్ కమిటీ సభ్యులు , అనుబంధ సంఘాల సభ్యులు తగు సమయానికి పాల్గొనవలెనని కోరుతున్నాం. మంచాల మండల ప్రధాన అధ్యక్ష కార్యదర్శు లు చీరాల రమేష్, బహదూర్ నాయక్,

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు



ఇబ్రహింపట్నం డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి :10 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారిని కుటుంబసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి - లాస్య రెడ్డి గారి దంపతులు.



# బాలయ్య - బోయపాటి.. ఏం జరుగుతోంది?



నందమూరి బాలకృష్ణ- బోయపాటి శ్రీనులది హిట్ కాంబినేషన్ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించాయి. బాలయ్యకు పెద్ద కమర్షియల్ సినిమాలుగా గుర్తింపు తేవడమే కాకుండా ఆయన కెరీర్‌లో సూపర్? హిట్? చిత్రాలుగా కూడా నిలిచాయి. బోయపాటి మిగతా హీరోలతో ఎలాంటి సినిమా చేసినా.. బాలకృష్ణతో సినిమా అంటే మాత్రం రెచ్చిపోయి డైలాగులు చెప్పిస్తారు. ఫైట్లు చేయిస్తూ ప్రేక్షకుల్లో మంచి ఊపు తెప్పిస్తారు. ప్రస్తుతం బోయపాటి- బాలయ్య కూడా అదే పనిలో ఉన్నారు! ఈ సూపర్ హిట్ కాంబో నాలుగో సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు. వీరి కాంబోలో కొత్త సినిమా అనగానే అందరూ అఖండ-2 ఎక్స్?పెక్ట్ చేస్తారు. ఎందుకంటే సీక్వెల్ స్టోరీ రెడీగా ఉందని ఆ మధ్య ఓ రియాలిటీ షోలో బోయపాటి స్టేట్ మెంట్ కూడా ఇచ్చారు. కానీ ఇప్పుడు బాలయ్య మాత్రం ఫ్రెష్ కథతో వెళ్దామని అనుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూడు స్టోరీలు బాలయ్యకు నచ్చాయట. దీంతో బోయపాటి ఏ కథతో ముందుకు వెళ్లాలో తెలియక డైలమాలో పడ్డారట. అయితే బాలకృష్ణకు మూడు స్టోరీలు నచ్చడంతో ఏ స్టోరీని ఫైనల్ చేసి బోయపాటి ప్రేక్షకుల ముందుకు వస్తారన్నది టాలీవుడ్ లో ఆసక్తికరంగా మారింది. ఇటీవలే బాలయ్య భగవంత్ కేసరిలో థియేటర్లలోకి రాగా.. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. బాలకృష్ణ కెరీర్?లో ఇది 109 వ చిత్రం. దీంతో ఈ సినిమా ఎన్?బీకే 109 (NBK) వర్కింగ్ టైటిల్?తో రూపొందనుంది. సితార బ్యానర్?పై సూర్యదేవర నాగవంశీ, ఎస్.సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లు కొట్టిన సీనియర్ హీరోగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు బాలయ్య. ఇప్పుడు బాబీతో చేస్తున్న సినిమాతో హిట్టు అయితే ఆయనకు తిరుగులేదు. ఆ తర్వాత వచ్చే బోయపాటి ఎలాగో హిట్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి వరుసగా ఐదు సినిమాలను హిట్లు కొట్టిన సీనియర్ హీరో గా ఎవరికీ సాధ్యం కాని రికార్డ్ సృష్టించడానికి బాలకృష్ణ సిద్ధమవుతున్నారు.

## క్రేజీ టైటిల్ తో యష్ నెక్స్ట్ రిలీజ్ డేట్ కూడా ఫిక్స్.!




కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన గత చిత్రాలు కేజీయఫ్ సిరీస్ హిట్ అయ్యిన తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది చాలా కాలం సస్పెన్స్ గానే ఉంది. మరి ఈ చిత్రం మోస్ట్ అవైటెడ్ గా మారిన ఈ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ పై మేకర్స్ ఇప్పుడు సాలిడ్ అనౌన్సమెంట్ తో భారీ అప్డేట్ రివీల్ చేశారు. ఈ చిత్రం టైటిల్ సహా రిలీజ్ డేట్ ని కూడా లాక్ చేసేసి ఫ్యాన్స్ కి అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇక ఈ భారీ చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ టైటిల్ టీజర్ ని స్టన్నింగ్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ తో రివీల్ చేస్తూ ఈ సినిమా టైటిల్ ని "టాక్సిక్" అంటూ రివీల్ చేయగా ఇందులో యష్ లుక్ కూడా ఎలా ఉంటుంది అనేది హింట్ ఇచ్చారు.

## యశ్ 19 అప్డేట్ ఆగయా.. పవర్ఫుల్ టైటిల్

పాన్ ఇండియా స్టార్ యశ్ అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నసమయం ఆసన్నమైంది. యశ్ కొత్త సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వచ్చేసింది. కొద్ది రోజుల క్రితం యశ్ 19వ సినిమాకు సంబంధించి అప్డేట్ రాగా.. మూవీ టైటిల్ మాత్రం అనౌన్స్ చేయలేదు. తాజాగా శుక్రవారం ఉదయం 9.55 గంటలకు టైటిల్ ను మేకర్స్ ప్రకటించారు. దాంతోపాటు టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను కూడా రిలీజ్ చేశారు. యశ్ 19వ సినిమాకు టాక్సిక్ టైటిల్ ను ఖరారు చేశారు మేకర్స్. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ అన్న ట్యాగ్ లైన్ ను కూడా యాడ్ చేశారు. ఇది టైటిల్ అనౌన్స్‌మెంటే అయినప్పటికీ ఆ వీడియోలో యశ్ లుక్‌ను కూడా రివీల్ చేశారు. కానీ అది క్లారిటీగా కనిపించడం లేదు. టాక్సిక్ పేరు బ్యాక్‌గ్రౌండ్‌లో తుపాకీతో యశ్ కనిపించారు. మరోవైపు, ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కానీ ఈ సినిమాలో హీరోయిన్ తో పాటు ఇతర వివరాలను మేకర్స్ వెల్లడించలేదు. త్వరలోనే ఈ వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. కేజీఎఫ్ సినిమాలతో యశ్ దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాకీ భాయ్‌గా ప్రేక్షకుల మదిలో నిలిచిపోయారు. పాన్ ఇండియా స్టార్ గా తనకంటూ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. అయితే చాలా నెలలుగా కొత్త సినిమాను ప్రకటించలేదు యశ్. తన తర్వాతి సినిమా కేజీఎఫ్ చిత్రాలను మించి ఉండాలన్న ఉద్దేశ్యంతో కథల ఎంపిక కోసం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారట. దాదాపు సంవత్సరం నుంచి కథల్ని వింటూనే ఉన్నారట. ఫ్యాన్స్ అయితే యశ్ కొత్త సినిమా ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసి అలసిపోయి సోషల్ మీడియా వ్యాప్తంగా అసహనం కూడా వ్యక్తం చేశారు. యశ్ మాత్రం మంచి కథ కోసం వెతికి వెతికి చివరకు టాక్సిక్ కథకు ఓకే చేప్పారు. మరికొద్దిరోజుల్లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.




## నాని.. జెట్ స్పీడ్ లో మరో ప్రాజెక్ట్



నేచురల్ స్టార్ నాని.. వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తున్నారు. దసరా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నాని.. తాజా హాయ్ నాన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. హిట్ టాక్ సంపాదించుకుంది. ఈ చిత్రం షూటింగ్ పూర్తి అయిన తరువాత తమిళ దర్శకుడు సిబి చక్రవర్తితో సినిమా చేయనున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయట. ఏప్రిల్ లేదా మే నుండి రెగ్యులర్ షూట్ ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందట. ఈ సినిమాలో హీరోయిన్ గా పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే కనిపించనుందట. అయితే ఈ సినిమాను కూడా నాని వేగంగా పూర్తి చేయలానుకుంటున్నారట. ఎందుకంటే దర్శకుడు శైలేష్ కొలను తో హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రాజెక్ట్ చేయాలని నాని భావిస్తున్నారట. ఇప్పటికే ఈ సీక్వెల్ కు సంబంధించిన హింట్ ను హీరో అడవి శేష్ హిట్ 2 క్లైమాక్స్ లో ఇచ్చిన విషయం మనకు తెలిసిందే. తన లైనప్ లో ఇన్ని సినిమాలు పెట్టుకున్న నాని.. మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారట. తనకు దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో మరో మూవీ చేయడానికి రెడీ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ లైనప్ చూస్తుంటే.. నాని వచ్చే ఏడాదంతా బిజీబజీగా గడపనున్నారు. వరుస షూటింగ్ లలో పాల్గోనున్నారు. ఒకవైపు క్లాస్ ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంటూనే మరొక వైపు మాస్ సినిమాలను చేయాలన్న నాని ఆలోచనాలు ఎంత వరకు సక్సస్ అవుతాయో చూడాలి మరి.

## ఉస్తాద్ కోసం ఆ అగ్ర హీరోలు రాగలరా?



సినిమా స్టార్లందరూ ఓటీటీల వైపు చూస్తున్న ఈ కాలంలో మరో టాలీవుడ్ స్టార్ మంచు మనోజ్ కూడా ఈటీవీ విన్ ద్వారా ఎంట్రీ ఇస్తున్నారు. ఉస్తాద్ పేరుతో ఓ కొత్త సెలబ్రిటీ టాక్ షో చేయబోతున్నారు. డిసెంబర్ 15 నుంచి ఈటీవీ విన్ ఓటీటీలో ఈ షో స్ట్రీమింగ్ కానుండగా అందుకు సంబంధించిన ప్రోమో ఇటీవలే విడుదలై ఆసక్తి రేపుతోంది. ఈ షో కోసం ఇప్పటికే యూనిట్.. పలువురు హీరోలను గెస్ట్ లుగా రప్పించి షూట్ పూర్తి చేసిందట. మాస్ మహారాజా రవితేజ, నేచురల్ స్టార్ నాని, యంగ్ హీరో అడవి శేష్ పై షూట్ కంప్లీట్ చేసిందట. మరికొంతమంది యంగ్ హీరోలను కూడా పిలవాలని చూస్తోందట. ఆ జాబితాలో జూనియర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేర్లు ముఖ్యంగా వినిపిస్తున్నాయి. తారక్, రామ్ చరణ్ ఈ షోకు రాగలరా అంటూ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆర్ ఆర్ ఆర్ తర్వాత చిన్న బ్రేక్ తీసుకున్న వీరిద్దరు ఇప్పుడు సినిమా షూటింగ్స్ లో ఫుల్ బిజీగా ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఓ వైపు దేవరలో నటిస్తుండగా.. చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత కూడా వీరిద్దరి కాల్షీట్లు ఫుల్ బిజీగా ఉన్నాయి. తారక్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేయనుండగా.. చరణ్ బుచ్చిబాబుతో మూవీలో నటించనున్నారు. మరికొందరు మాత్రం షూటింగ్స్ కు చిన్న బ్రేక్ ఇచ్చి వీరిద్దరు మనోజ్ షోకు వస్తారని అంటున్నారు."నేను మీ మనోజ్. నా కథ మీరు రాసుకున్నది, నా రాక మీరు పిలుస్తున్నది. ప్రతి హీరోని నడిపించే సైన్యం ఫ్యాన్స్. ప్రతి స్టారూ సంపాదించుకునే ధైర్యం ఫ్యాన్స్. అలాంటి ఫ్యాన్స్ కు నేను ఇవ్వబోతున్న రిటర్న్ గిఫ్టే ఉస్తాద్" అని మనోజ్ ప్రోమో లో చెప్పారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ షోను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. తెలుగు ఓటీటీల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం కోసం ఆరాటపడుతున్న ఈటీవీ విన్ ఈ కొత్త షోపై ఆశలు పెట్టుకుంది. అయితే టాలీవుడ్? హీరోలు షోస్? కు హోస్ట్?లుగా వ్యవహరించడం ఇదేం కొత్తకాదు. ఇది వరకే తెలుగు టాప్? హీరోలు జూనియర్ ఎన్?టీఆర్ (బిగ్?బాస్ తెలుగు సీజన్ 1, మీలో ఎవరు కోటీశ్వరుడు), నేచురల్ స్టార్ నాని (బిగ్?బాస్ సీజన్ 2), రానా దగ్గుబాటి (No.1 యారి), మెగాస్టార్ చిరంజీవి (మీలో ఎవరు కోటీశ్వరుడు), నాగార్జున అక్కినేని (బిగ్?బాస్ సీజన్ 3 నుంచి), నందమూరి బాలకృష్ణ (అన్?స్టాపబుల్ టాక్ షో) హోస్ట్?లుగా చేశారు.



## తెలుగులో డబ్బింగ్ హవా.. 50కోట్ల సినిమాలివే!



తెలుగులో డబ్బింగ్ సినిమాలకు మంచి మార్కెట్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా తమిళ హీరోల సినిమాలను టాలీవుడ్ ప్రేక్షకులు ఎక్కువగా ఆదరిస్తారు. అక్కడి సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, సూర్య, కార్తీ, విజయ్ లాంటి హీరోలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. వారి సినిమాలు చాలా వరకు టాలీవుడ్ లో సూపర్ హిట్ అయ్యాయి. బాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలు కూడా తెలుగులో హిట్ టాక్ సంపాదించుకుని వసూళ్ల వర్షం కురిపించాయి. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారు. అయితే రజనీ సూపర్ హిట్ మూవీ రోబో.. తొలిసారి తెలుగు రాష్ట్రాల్లో 50 కోట్ల రూపాయల గ్రాస్ సాధించింది. ఆ తర్వాత ఆ సినిమాకు సీక్వెల్ గా వచ్చిన రోబో 2.0 కూడా 2018లో రూ.50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ రెండింటికి మధ్యలో విక్రమ్ బ్లాక్ బస్టర్ మూవీ ఐ మనోహరుడు.. 2018లో సూపర్ హిట్ టాక్ సంపాదించి 50 కోట్లకు పైగా వసూలు చేసింది. ఆ తర్వాత కొవిడ్ మహమ్మారి విజృంభించడంతో సినిమా రిలీజ్ లు, వసూళ్ల వర్షాలు తగ్గాయి. పోస్ట్ పాండమిక్ ప్రపంచంలో మళ్లీ ఊపందుకున్నాయి. కన్నడ స్టార్ యశ్- ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కిన కేజీఎఫ్-2 ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా రూ.50 కోట్ల గ్రాస్ మైలు రాయిని అందుకుంది. అనేక రోజుల పాటు ఈ సినిమాకు అభిమానులు క్యూ కట్టారు. రూ.50కోట్ల వసూళ్లను అందించారు. హాలీవుడ్ మూవీ అవతార్-2 కూడా భారీగా వసూళు సాధించింది. 2023లో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షమే అని చెప్పొచ్చు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989